# నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 30, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




## యాదాద్రీశుడిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం దర్శించుకున్నారు. ఎర్రబెల్లికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. దేవస్థానం వద్దకు చేరుకోగానే అర్చకులు పూర్ణకుంభ స్వాగతం

2లో...



విలేజ్ బస్ ఆఫీసర్ల నియామకం

15 రోజులకొకసారి సమావేశాల నిర్వహణ

ప్రజా రవాణా మెరుగుపరిచేందుకు చర్యలు

### ఆదాయం పెంచుకునే దిశగా ఆర్‌టిసి..

# అడుగులు

**నడిగూడెం, ప్రభాతవార్త : ఆర్‌టిసికి ఆదాయం రావడం లేదని పల్లె సీమలకు పల్లెవెలుగు బస్సులు దూరమయ్యాయి. ప్రైవేట్ వాహనాల సంఖ్య పెరగడం, గ్రామాలకు సైతం వాహనాలు ప్రయాణిస్తుండడంతో ఆర్‌టిసి ఆదాయానికి గండి పడింది. ఆదాయం రావడం లేదనే ఉద్దేశ్యంతో ఆర్‌టిసి అధికారులు గ్రామాలకు నడిపే బస్సులను నిలిపివేశారు. ఆదాయం వస్తున్న పలు గ్రామాలకు, పట్టణాలకు నడుపుతున్న సంగతి తెలిసిందే. దీంతో రోజు రోజుకు పల్లె వెలుగు బస్సులు గ్రామాల వైపు తొంగి చూడని పరిస్థితి నెలకొంది.**

గమ్యస్థానం చేరాలంటే ప్రత్యామ్నాయం వెతుక్కోక తప్పదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం , టిఎస్ఆర్‌టిసి ఉన్నతాధికారులు పల్లెవెలుగు బస్సులను గ్రామాలకు నడపాలనే ఉద్దేశ్యంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆర్‌టిసి విలేజ్ బస్ ఆఫీసర్లను నియమించారు. వారికి కొన్ని బాధ్యతలను అప్పగించారు. ఆసక్తి ఉన్న డ్రైవర్లు, కండక్టర్లను విలేజ్ ఆఫీసర్లుగా నియమించి వారు చేయాల్సిన పనులు, విధులు అధికారులు నిర్ణయించారు. మే 1 నుండి వారు తమ కార్యాచరణ ప్రణాళికను గ్రామాల్లో అమలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2 వేల మంది విలేజ్ బస్ ఆఫీసర్లను రంగంలోకి దింపనున్నారు. ఒక్కొక్కరికి ఐదు గ్రామాలను

2లో...







2 లో..

# పరిహారం.. పరిహాసం

**గుండాల, ప్రభాతవార్త : పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం పరిహాసంగానే మారింది. నష్టం కొండంత జరిగితే గోరంత మాత్రమే జరిగినట్టు సర్వేలో తేల్చారు. 33 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగిన పంటలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతుండగా .. బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నష్టం పోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు చొప్పున పరిహారం చెల్లించాలని సీఎం హామీ ఇచ్చి 35 రోజులు గడిచిపోతున్న నేటికి ఏ ఒక్కరైతు ఖాతాల్లో చిల్లిగవ్వ జమ చేసిన దాఖలాలు కనిపించడం లేదు. కాగా గత నెల 18,19న ఈదురుగాలులతో కూడిన వర్షానికి వరి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటలు నేలవాలాయి.**

నష్టం కొండంత ..

సాయం గోరంత !

6470 మంది రైతులకు

రూ.7.47 కోట్లు

నెల రోజులు గడిచిపోతున్నా నెరవేరని సీఎం హామీ

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు తుది పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మొత్తం 25 పరీక్షా కేంద్రాలలో 11239 మంది అభ్యర్థులకు పరీక్ష



ఎస్‌పి కె.అపూర్వ రావు

2లో...



12లో...

నేడు యాదాద్రి జిల్లాలోకి భట్టి విక్రమార్క

## పీపుల్స్ మార్చ్

500ల కిలోమీటర్‌లు పూర్తి చేసుకుని ఆలేరులో అడుగుపెడుతున్న యాత్రకు విస్తృత ఏర్పాట్లు



2లో..

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

### వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల

**తిరుమలగిరి 29 ప్రభాతవార్త**

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల డిమాండ్ చేశారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి వెళ్తుండగా వైఎస్సార్ టిపి పార్టీ నాయకులు మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఆకాల

## ఖైనీ ఇవ్వలేదని ఖతం చేశాడు

వివరాలు వెల్లడించిన డిఎస్పీ వెంకటగిరి



2లో...

**దామరచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మద్యం మత్తులో మానవుడు విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి క్రూరంగా మారిపోతున్నారు. రూ.5 కూడా విలువ చేయని ఖైనీ అడిగితే ఇవ్వలేదన్న కోపంతో తోటి కార్మికుడిని బండరాళ్లతో మోది హత్య చేసిన దారుణ

# పరిహారం.. పరిహాసం..

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి జిల్లాలో 35,829 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమిక అంచనా నివేదికలను పంపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 19వేల ఎకరాల్లో వరి, 800 ఎకరాల్లో మామిడి పంటలు దెబ్బతిన్నట్లు సంబంధిత అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. కానీ క్షేత్రస్థాయిలో నిర్వహించడం సర్వే కేవలం 6470 మంది రైతులకు చెందిన 7476.01 ఎకరాల్లో ఎకరాలల్లోనే పంట నష్టం జరిగినట్టు నిర్ధారించారు. 33 శాతం కంటే ఎక్కువగా నష్టం జరిగిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గత నెలలో అకాల వర్షాలు, వడగండ్ల వానలు జోరుగా కలిశాయి. మొక్కజొన్న, వరి పొద్దు తిరుగుడు పంటలు నేలవాలగా, మామిడి కాయలు రాలిపోయాయి. గుండాల, మండలంలోని తుర్కలషాపురం, బండకొత్తపల్లి, వస్తాకొండూర్, వంగాల, అంబాల, పాచిల్ల తదితర గ్రామాల్లో వడగండ్ల వానకు వరిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని సంబంధించిన అదికారలు నివేదికలను పంపించారు. గత నెలలో కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లా కేంద్రంగా కేవలం 13,182 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. ఇందుకు గాను 6470 మంది రైతులకు చెందిన 7476.01 ఎకరాల్లో పంటలు దెబ్బతిందని, అందుకు గాను ప్రభుత్వం రూ.7,47,60,250లను మంజూరు చేసింది. ఇందులో గుండాల మండలంలో 2225 మంది రైతులకు 2525 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్టు నిర్ధారించడంతో అందుకు గాని ప్రభుత్వం నుండి రూ.2,52,50,750లను మంజూరైనట్లు తెలిసింది. అదే నల్లగొండ జిల్లాలో 371 రైతులకు గాను రూ.371.24 ఎకరాల్లో పంటల దెబ్బతి న్నట్లు అధికారులు నిర్ధారించడంతో రూ.37.16 లక్షలు మంజూరయ్యాయి. అలాగే సూర్యాపేట జిల్లాలో 3960 మంది రైతులకు గాను 5328 ఎకరా ల్లో పంటలు దెబ్బతిన్నట్లు నిర్ధారించడంతో ప్రభుత్వం నుండి రూ.5.32 కోట్లు మంజూరు అయ్యాయని, వరి పంటలతో పాటు వందలాది ఎకరాల్లో మామిడి కాయలు రాలిపోయాయి. కానీ వీరికి ప్రభుత్వం పైసా పరిహారం ఇవ్వడం లేదు. అయితే పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇచ్చి ఆదుకుంటామని, గత నెల 23న సీఎం కేసిఆర్ హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మార్చి 18,19 తేదీలలో





కురిసిన అకాల వర్షాలతో జరిగిన నష్టాన్ని మాత్రమే అంచనా వేయాలని, ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు రావడంతో కేవలం ఐదు రోజుల వ్యవధిలో జరిగిన నష్టాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే గత నెలలో కురిసిన అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయినప్పటికి ప్రతి రైతుకు ఎక్కువలో ఎక్కువ కేవలం 2 ఎకరాల్లో వరకే పరిహారం అందేలా నివేదికలను తయారు చేయడంతో బాధిత వ్యవసాయ రైతాంగం గుండెలు బాధుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన వాస్తవంగా ఏ రైతు ఎన్ని ఎకరాల్లో పంటలు నష్టపోతే అన్ని ఎకరాలల్లోని పంటలకు నష్టపరిహారం అందేలా ఏ మేరకు మార్గదర్శకాలు రూపొందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఆదాయం పెంచుకునే దిశగా ఆర్‌టిసి అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయిస్తూ నిర్ణయించారు. కేటాయించిన గ్రామాల్లో వారు తిరుగుతూ గ్రామస్తుల సమస్యలు తెలుసుకోవాలి. ఆర్‌టిసి ఆదాయం పెంచుకునేందుకు చర్యలు చేపట్టాలి. రెగ్యులర్‌గా విధులను నిర్వహిస్తూనే సెలవు దినాల్లో వీకీ్ల ఆఫ్ రోజుల్లో విలేజ్ బస్ ఆఫీసర్లు కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలి. సర్పంచ్, ప్రజలతో 15 రోజులకొకసారి సమావేశాలు నిర్వహించాలి. ప్రజలు ఆర్‌టిసి పట్ల ఏ అభిప్రాయంతో ఉన్నారు. సంస్థ నుండి వారు ఏమి కావాలని కోరుకుంటున్నారో తెలుసుకోవాలి. బస్సులు నడిపితే సహకరించాలని, ఆర్‌టిసి ఆదాయం పెంపుకు తోడ్పడాలని ప్రజలకు వివరించారు. 15 రోజులకొకసారి సర్పంచ్‌లు, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివరాలు సేకరించారు. గ్రామీణ ప్రజలు బస్సులు ఎక్కేలా చూడాల్సిన భాద్యతను విలేజ్ బస్ ఆఫీసర్లు తీసుకోవాలి. రాష్ట్రంలో 12769 గ్రామాలు ఉన్నాయి. 2 వేల మంది విలేజ్ బస్ ఆఫీసర్లను అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా నియమించారు. కొత్త్త బస్‌లు కొనేందుకు నిధుల కొరత, బస్సుల సంఖ్య తగ్గడం, అద్దె బస్సుల సంఖ్య పెరగడం, ఆదాయం ఉన్న మార్గాలకే ప్రాధాన్యత ఇవ్వడం తదితర కారణాలతో గ్రామాలకు బస్సులు దూరమయ్యాయి. అందుకే ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడంతో పాటు పల్లెలకు బస్సులను నడపాలనే పట్టుదలతో విలేజ్ బస్ ఆఫీసర్ల నియామకానికి తెర లేపింది. రెగ్యులర్ విధులను నిరక్వహిస్తూ విలేజ్ బస్ ఆఫీసర్లుగా గ్రామాల్లో మంచిగా పనిచేసేవారికి నెలకు అదనంగా కొంత మొత్తంలో పైకం కూడా చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అంతే కాకుండా మంచిగా పనిచేసే వారికి ప్రోత్సాహకాలు కూడా అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి గ్రామాలకు తిరిగి బస్సులు నడిపేలా పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వం, టిఎస్‌ఆర్‌టిసి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. 15 రోజులకొకసారి విలేజ్ బస్ ఆఫీసర్లు ప్రజలను కలిసి ప్రజా రవాణా మెరుగుపరిచే లక్ష్యంగా చర్యలు చేపట్టాలి. సమస్యలుంటే తమకు ఫోన్ ద్వారా తెలియపరచాలని మొబైల్ నెంబర్లు ఇవ్వాలి. గ్రామాల్లో జాతరలు, ఉత్సవాలు తదితర కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సమాచారం తెలుసుకుని ఆ సమయంలో బస్సులు నడిపేలా ఆదాయం పెంచుకునేలా విలేజ్ బస్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలి. ప్రయాణీకులంతా ఆర్‌టిసి బస్సులోనే ప్రయాణించేలా చైతన్యపరిచి ప్రైవేట్ వాహనాల దూకుడుకు కళ్లెం వేసేలా చర్యలు తీసుకుని ఆర్‌టిసి ఆదాయం పెంపుకు విలేజ్ బస్ ఆఫీసర్లు కృషి చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందున గ్రామీణ ప్రజలంతా సహకరిస్తే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది.

# ఖైనీ ఇవ్వలేదని ఖతం చేశాడు

(మొదటి పేజీ తరువాయి..)

వెంకటగిరి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26నదామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద జార్కండ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు రఘునందన్‌రామ్ హత్య కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ఎట్ట్కేలకు కేసును ఛేధించారు. జార్కండ్ రాష్ట్రంలోని బిస్వాపూర్‌కు చెందిన మృతుడు రఘునందన్‌రామ్ బీహార్ రాష్ట్రంలోని నవాడిగ్రామానికి చెందిన నిందితుడు ఓం ప్రకాశ్‌గుప్త యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో కొంతకాలంగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసలైన వారు తరుచుగా మద్యం సేవిస్తూ ఉండేవారని, ఈనెల 23న కూలీ డబ్బులు రావడంతో ఇరువురు పని ఎగ్గొట్టి మద్యం తాగుతూ జల్సా చేస్తున్నారని, ఇదే క్రమంలో 25వ తేదిన పవర్‌ప్లాంట్ ప్రహరీగోడ బయట మద్యం దుకాణంలో ఇద్దరు తప్పతాగి సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్లాంట్‌కు వెళుతుండగా నిందితుడు ప్రమోద్ మృతుడు రఘునందన్‌ను ఖైనీ పెట్టాలని కోరడంతో అతడు నిరాకరించి బూతులు తిడుతూ ప్లాంట్‌లోకి వెళుతుండగా నిందితుడు వెనుక నుండి బండరాయితో అతని తలపై బలంగా మోదాడని,



తిరిగిఅతను పైకి లేవబోతుండగా మళ్లీ బండరాళ్లతో తీవ్రంగా మోదడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చుట్టుపక్కల సమాచారం, సిసి టివి ఫుటేజ్‌ల ఆధారంగా నిందితుడిని కొద్ది వ్యవధిలోనే గుర్తించిన రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్‌ఐలు మామిడి రవికుమార్, నర్సింహులు, హరిబాబు, నరేష్, సిబ్బంది ఇంకేసార్ అహ్మద్, గోపయ్య, రాజారాం, సతీష్, తోట భాస్కర్, ఖయ్యూం, వెంకటేశ్వర్లును డిఎస్‌పి వెంకటగిరి, ఎస్‌పి అపూర్వరావులు అభినందించారు. నిందితుని రిమాండ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

(మొదటి పేజీ తరువాయి..)

పలికారు. అనంతరం అంతరాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రాల్లో కేసిఆర్ అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది మేమే అని ధీమా వ్యక్తం చేశారు. కావున శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు తీసుకోవడానికి వచ్చానని అన్నారు. అంతేకాకుండా దేశంలో బీఆర్‌ఎస్ పార్టీ మొదటి స్థానంలో ఉండాలని, కేసిఆర్ నాయకత్వం భారతదేశ ప్రజలు కోరుకుం టున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పాఈర్ట విజయం సాధించిన అనంతరం మళ్ళీ స్వామివారిని దర్శించుకుంటానని అన్నారు. అదేవిధంగా నూతన సెక్రటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసిఆర్ ఆ భవనం నుండి మంచి పాలన అందించాలని ఆ దేవుడిని కోరుతున్నానని అన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాలు వడగండ్ల వానకు 2 లక్షల 50 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష 50 ఎకరాలకు పంట నష్టపరిహారంగా 10 వేలు ఇస్తానని మార్చి నెలలో ప్రకటించి ఇప్పటి వరకు అందించలేదని చెప్పారు. వడగండ్ల వాన ఆకాల వర్షాలకు వరి, మామిడి, మిరప, మొక్కజొన్నతో పాటు వివిధ రకాల కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆ రైతులను కోలుకోకుండా చేశాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి ముఖ్యమంత్రి కెసిఆర్ 9 సంవత్సరాలలో రైతులకు చేసిందేమి లేదన్నారు. విత్తనాలు ఎరువుల మీద సబ్సిడీలు ఎత్తి వేయడం వల్ల పంట పెట్టుబడులు రైతులకు ఎక్కువయ్యాయని చెప్పారు. దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేలు, నాయకులు అవినీతీ అక్రమాలకు పాల్పడ్డ చిట్టా ఉందని చెప్పె ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యే నాయకులపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దళితుల సొమ్ముతో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలతో పాటు సిఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇది బంగారు తెలంగాణ కాదు బందిపోట్ల రాష్ట్ర సమితిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాంరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న, సురేష్, వైఎస్సార్ టిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు తుది పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రభాతవార్త-నల్లగొండ



ఆదివారం నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ తుది పరీక్ష నిర్వహణకు పోలీస్ నియామక మండలి సూచనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎస్‌పి కె.అపూర్వరావు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షాల కేంద్రాల వద్దకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. రాతపరీక్ష కోసం నల్లగొండ పరీక్షా కేంద్రంలో 25పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈపరీక్ష ఉదయం 10గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఉమ్మడిజిల్లా నుంచి 11,239 మంది అభ్యర్థులు పరీక్షకు అర్హత సాధించారని వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు విధించడం జరుగుతుందని, పరీక్షా క్షేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జీరాక్స్ సెంటర్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్, అన్ని మూసివేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుంచి 500మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష రాసే అభ్యర్థులకు సూచనలు చేశారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించబడదు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌పై పాస్ పోర్టు సైజ్ ఫోటో అంటించుకొని రావాలి. లేనిచో పరీక్షకు అనుమతించరు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో అన్ని వివరాలను సరిచూసుకోవాలి. పరీక్షా కేంద్రాల్లోకి బ్యాగులు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు. పరీక్షఖు బయోమెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారు. కాబట్టి మెహిందీ, టాటూలూ పెట్టుకోవద్దు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన హాల్ టికెట్, బ్లాక్, బ్లూ పెన్ మాత్రమే తీసుకురావాలి. పరీక్ష వేళలు ముగిసేవరకు అభ్యర్థులు హాల్‌లోనే ఒక్కసారి పరీక్షా హాలు లోకి అనుమతించిన తర్వాత పరీక్ష పూర్తి అయిన అనంతరం మాత్రమే బయిటకు అనుమతిస్తారు.

## తెలంగాణ భరోసా గోడ పత్రిక ఆవిష్కరణ

*చింతపల్లి,29ఎప్రిల్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ భరోసా సభ గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవర కొండ నియోజకవర్గ బిఎస్పీ ఇంచార్జ్ ఎర్ర కృష్ణ జాంబవ్ , నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేష్ నాయక్‌లు హాజరై మాట్లాడుతూ మే 7న సరూర్‌నగర్ గ్రౌండ్‌లోజరుగనున్న బహిరంగ సభకు తెలంగాణలోని సబండ వర్గాల ప్రజలకు ,విద్యార్థులు, నిరుద్యోగులు, తెలంగాణలో అణచివేయ బడుతున్న సమాజికవర్గాలకు భరోసా ఇవ్వడానికి విచ్చేస్తున్న బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు యుపి మాజి ముఖ్యమంత్రి మాయావతి నాయ కత్వాన్ని బలపరచాలన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీజెండా ఎగరవేయాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దృఢ సంకల్పంతో జరుగుతున్నటువంటి ఈ సభను విజయవంతం చేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ కొండ లలిత, శ్రీకాంత్,అంబేద్కర్, శ్రీశైలం గిరి, సైదులు, ఆంజ నేయులు ,నితిన్, యాదగిరి, జాన్, మంగునాయక్ ,కోటేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ..... సురేందర్‌రెడ్డి

*చండూరు,29ఎప్రిల్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలో ఉన్న సమస్యలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారులు, బిజెపి జిల్లా నాయకులు కళ్లెం సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బై ఎలక్షన్‌లో మంత్రులు ఎమ్మెల్యేలు సర్వేచేసిన అన్ని పనులు చేస్తామని హామిఇచ్చి ఏ ఒక్క పనిచేయ లేదని , మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. రెవెన్యూ డివిజన్, వందపడకల ఆసుపత్రి ,బ్రిడ్జి నిర్మాణం, డబుల్‌లైన్‌రోడ్డు, రైతులకు రుణ మాఫి, నిరుద్యోగ భృతి తదితర హామిలు నెరవేర్చలేదని ,మోసపూరిత మాటలలతో , అమలుగాని హామిలతో ప్రజలను మోసం చేశారని ధ్వజ మెత్తారు. దత్తత తీసుకుంటానన్న ట్విట్టర్ టిల్లు ముఖ్యమంత్రి ఎక్కడ అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

## పంచాయితీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె

*చండూరు,29ఎప్రిల్,ప్రభాతవార్త:*



చండూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జూనియర్ అవుట్‌సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు శనివారం శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు సమ్మెకు మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్‌యాదవ్ మాట్లాడుతూ పంచాయితి కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని , వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, తాస్కానిగూడెం సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య, బంగారిగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్నగౌడ్, గొల్లగూడెం సర్పంచ్ సాపిడి రాములు, బంగారిగడ్డ పంచాయితి కార్యదర్శి కోటయ్య,ఉడుతాలపల్లి కార్యదర్శి బి కాసిం,నెర్మట కార్యదర్శి శేఖర్,పెల్లెంల కార్యదర్శి ప్రభువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి అనుగ్రహముతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*డిండి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



కోట మైసమ్మ తల్లి అనుగ్రహముతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం డిండి మండలం బ్రాహ్మణపల్లి తండాలో కోట మైసమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవం కార్య క్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత తొమ్మిది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అంది స్తుందన్నారు. ప్రజలు అందరు సుఖ సంతో షాలతో ఉన్నారన్నారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ని సన్మానించారు. ఈకార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ తుం నాగార్జున్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షుడు మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి,గ్రామ సర్పంచి బొజ్జ అలివేలమ్మ పర్వత్‌రెడ్డి, ఉపసర్పంచి మూడవత్ బిచ్చనాయక్, కుందారపు విజయ్‌యాదవ్, మూడవత్ దాస్రునాయక్, బాతక నారాయణయాదవ్, ఈడమోని నాగరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

## కట్టంగూర్‌లో జెపిఎస్,ఓపిఎస్‌ల శాంతియుత నిరవధిక సమ్మె

*కట్టంగూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జెపిఎస్,ఓపిఎస్ కార్యదర్శులు శనివారం శాంతియుత నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జెపిఎస్‌లను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనరీ కాలాన్నీ సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఓపిఎస్‌లను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకొని వారికి కారుణ్య నియామకాలను చేపట్టాలని, జిఓ 317వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా రెండవ జరిగిన కార్యక్రమానికి మండల ఎంపిడబ్ల్యూస్ అసోసియేషన్, ముత్యాలమ్మగూడెం సర్పంచి సుంకరబోయిన వెంకన్న, ఉపసర్పంచి లింగస్వామిలు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్,ఓపిఎస్ మండలశాఖ అధ్యక్షులు శిగ శ్రీను, ఉపాధ్యక్షులు అశోక్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వీపూరి రవీందర్, సురేష్, సంతోష్, కర్నాటి సుష్మ, రేణుక, అనిల్, వెంకటేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శిగా సట్టు గోపి

*కట్టంగూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



పిఆర్‌టియు టిఎస్ మండలశాఖ నూతన ప్రధాన కార్యదర్శిగా సట్టు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు శనివారం జరిగిన కట్టంగూర్ మండల కార్యవర్గ సభ్యుల అత్యవసర సమావేశం నిమ్మనగోటి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కట్టంగూరు మండలానికి చెందిన రాష్ట్రబాధ్యులు, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు హాజరైనారు. ఇటీవల మండల కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుటకు అందరి అభిప్రాయాల సేకరణ తదుపరి ఎన్నికల అధికారి యూసఫ్ పాషా కట్టంగూర్ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీ సట్టు గోపి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అదేవిధంగా మండల ఉపాధ్యక్షులుగా మేడి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులుగా చందపాక నరేష్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డిలు నూతనంగా ఎన్నికైన మండల,జిల్లా కార్యవర్గ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండలశాఖ అధ్యక్షులు నీలా కనకయ్య, రాష్ట్ర బాధ్యులు బండా రమేష్‌రెడ్డి, అంబటి అంజయ్య, చిన్ని శ్రీనివాస్, రాధాకిషన్, ఉమ,సంగెం వెంకటమోహన్, అమృతయ్య,జిల్లా బాధ్యులు రమణరావు,కోటయ్య, రామ్‌రెడ్డి, మండల బాధ్యులు శ్యామల రవికుమార్,నిమ్మల శ్రీకాంత్‌రెడ్డి,కంచర్ల తిరుమల్‌రెడ్డి, గిరిధరాచారి, వెంకట్ రెడ్డి, కర్ణాటి రమేష్, చింతల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*కట్టంగూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఐకెపి విఓఎలు చేస్తున్న దీక్ష శనివారం నాటికి 13వరోజుకు చేరుకుంది. ఈసంద ర్భంగా విఓఏలు మండల కేంద్రంలో వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహిస్తూ బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకురాలు పొడిచేటి సులోచన మాట్లాడుతూ ఐకెపి విఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, తమకు కనీస వేతనంగా రూ.26వేలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి రూ.10లక్షల సాధారణ భీమా,ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన విఎఓలను సిసిలుగా పదోన్నతి కల్పించాలని సులోచన డిమాండ్ చేశారు.ఈసమ్మెలో విఓఏ సంఘం మండల అధ్యక్షులు బండ నాగమణి, కార్యదర్శి గద్దపాటి నాగేష్, కంచర్ల సుజాత, బండారి శైలజ, శ్రీధర్, రమణ, నాగమణి, మురళి, లలిత, ఊట్కూరి రేణుక, పార్వతమ్మ,స్నేహ, సాయికుమార్, నందిని, శశికళ, అనిత, విజయలక్ష్మి,పద్మ, జ్యోతి, యాదమ్మ, ఇంద్రకంటి సాయి, పులి పద్మ,వసంత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్యదర్శుల దీక్షలు

*డిండి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జేపిఎస్, ఓపిఎస్ కార్యదర్శులు చేపట్టిన దీక్ష శనివారం నాటికి రెండవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జేపిఎస్‌లను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనరీ కాలాన్నీ సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఓపిఎస్‌లను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో జూనియర్ పంచా యతీ కార్యదర్శులు వేణు, హరి, సూర్య, ఉపేందర్, మల్లేష్, తాహెర్, అంజి, సతీష్, శ్రీను, శిరీష, నాగేంద్రమ్మ, శంకరయ్య, గిరి, స్వామి, వాసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని మద్దతుకు కొనుగోలు చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

మోతె, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేలు, కేంద్ర ప్రభుత్వం 15 వేలు ఇవ్వాలని, తడిసిన వరి పంటను మద్దతు ధరలకే కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని విభాలాపురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగండ్ల వానలు, ఈదురు గాలులకు జిల్లాలో వేలాది ఎకరాలలో వరి, మిర్చి, మామిడి, నిమ్మ రైతులు తీవ్రంగా నష్ట



పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పంటలను మద్దతు ధరలకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యంగా భావించి కేంద్రం రాష్ట్రానికి, రైతాంగానికి సహాయం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నష్టపోయిన పంటలను పూర్తిగా నమోదు చేయడం లేదని, 4 ఎకరాలు పంట కోల్పోతే 1,2 ఎకరాలు మాత్రమే నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు న్యాయం జరగకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళన చేపడతామని మల్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, నాగం మల్లయ్య, కుంచం గోపయ్య, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, కొండ రాములు, వెలుగు మధు చెగువేరా, బూడిద లింగయ్య, బాపనపల్లి నాగయ్య, షేక్ జహీనాబీ, కొండ బాస్కర్, బి.వి వెంకటేశం, ముల్కూరి మణెమ్మ, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో లారీలు రాక ఇబ్బంది పడుతున్న రైతులు: తహసీల్దార్ పుష్ప

ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):



ఐకేపీ సెంటర్‌లో కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయడంలో చాలా జాప్యం జరగడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని తహశీల్దార్ పుష్ప అన్నారు. శనివారం మండలంలోని ఆత్మకూర్, నసీంపేట, రామోజితండా, సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరు బాధ్యతగా దాన్యం కొనుగోలు సహకరించాలని ఆమె కోరారు. ఆమె వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, పీఏసీఎస్ అధికారి లక్ష్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):

పట్టణ మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే పాస్ పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 30వ రోజుకు చేరింది. దీక్షలో కూర్చున్న బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య అండర్‌పాస్ నిర్మాణ కమిటీ కన్వీనర్ బందెల సుభాష్‌లకు ఓబీసీ జిల్లా కార్యదర్శి తునికి దశరథ అండర్‌పాస్ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కటకం రాజు తోట వెంకటయ్యలు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా బడుగు జహంగీర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందికరమైన రైల్వే అండర్‌పాస్‌ను కేంద్ర ప్రభుత్వం నాలుగు



సంవత్సరాల క్రితం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిధులకి ట్యాంక్ చేయాల్సిన అప్రోచ్ రోడ్ల పనులను అసమర్థత నిర్లక్ష్యం కారణంగా చేయలేకపోయిందని గత పర్యాయులు అండర్‌పాస్ కోసం బీజేపీ కార్యక్రమాలు పోరాటం చేసినప్పుడల్లా ఎమ్మెల్యే స్థానిక అధికార పార్టీ వారు స్పష్టత లేని హామీలను చెపుతూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అసలు అండర్‌పాస్ కోసం నిధులు కేటాయించి ఉంటే ఆర్ అండ్ బి అధికారులైన స్పష్టమైన ప్రకటన చేయాలని ఎంత నిధులు కేటాయించింది ఏ గుత్తేదారులకు పనులు అప్పజెప్పింది బహిరంగంగా ప్రజలకు చెప్పాలని లేనియెడల స్థానిక ఎమ్మెల్యే అండర్‌పాస్ నిర్మాణం పూర్తి తమ ప్రభుత్వానికి తమకు సాధ్యం కాదని రాజీనామా చేస్తే అన్న ఉప ఎన్నికలు వచ్చి బీజేపీ ఎమ్మెల్యే గెలిస్తే పనులు పూర్తిచేసి ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. అండర్‌పాస్ నిర్మాణం పూర్తి అయ్యే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి: కిరణ్

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):



సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టే పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గం కల్లూరి యువసేన అధ్యక్షులు బిసా కిరణ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు ఆలేరు నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు పెంబర్తి కాకతీయ తోరణంతో ప్రారంభమవుతుందని అనంతరం శ్రీనివాసపురం, పటేల్‌గూడెం, శివలాల్ తండా, గుండ్ల గూడెం, గ్రామాల్లో జరిగే పాదయాత్రకు, ఆలేరు కార్నర్ మీటింగ్ సమావేశాన్ని గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా గ్రామశాఖ అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, పెద్దఎత్తున హాజరై కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలో 3వ వార్డు లో జంగాల కాలనీ కాంగ్రెస్ కార్యకర్త రాపోలు విక్రమ్ ఇటీవల మాతృవియోగం చెందగా, మోతె వెంకటేష్ బావమరిది కన్నెం రామస్వామి మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకుని బీర్ల ఫౌండేషన్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం రోజున మృతుని కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):



నాగులపాటి అన్నారంలో 137వ మేడే పోస్టర్లను తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు జిల్లా నాయకులు తండు సురేష్ పాల్గొని మాట్లాడారు. 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని పనికి తగ్గ ఫలితం కావాలని లక్షలాదిమంది కార్మికులు సమ్మె చేస్తున్నటువంటి క్రమంలో మే ఒకటి నుండి తొమ్మిది వరకు సమ్మె చేస్తున్న కార్మికులపై తుపాకీ గుండ్ల వర్షం కురిపించారు. వేలమంది కార్మికులు చనిపోయి రక్తం వేరులై పారుతున్న క్రమంలో అందులో ఒక కార్మికుడు తమ చొక్కా విప్పి రక్తంలో ముంచి మే ఒకటో తారీఖున ఇది ఎర్రని జెండా ఇది కార్మికుల జెండా అని ఎగరేయడం జరిగింది. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి పెట్టుబడిదారి వ్యవస్థ కార్పొరేట్ సంస్థలను మెడలు వంచాలని ఆ విధంగా మేడు కార్యక్రమాలను జరపాలని ఆయన కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టేటి బిక్షం, మీసాల ఆనందు, జడంగి సైదులు, నారాయణదాసు వెంకన్న, నక్క శ్రీను, తొడ వంగి నాగయ్య, నక్క నాగేందర్, నగరికంటి వెంకన్న, పొడగంటి చిరంజీవి, బంటు వెంకన్న, నక్క శంకర్, మచ్చ గోవిందు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎండీ బాబా

ఆలేరు, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ మొదటి వార్డుకు చెందిన ఎండి బాబా కు ఆలేరు పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంబం అనిల్‌కుమార్‌రెడ్డి ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్త సమావేశంలో శనివారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎండి బాబా మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, ఎంపీపీ గందమాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: బీజేపీ

పెన్‌పహాడ్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన రైతుల ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు పోకల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని అన్నారం (బ్రిడ్జి), పెన్‌పహాడ్ పీఏసీఎస్, మాచారం ఐకెపి కొనుగోలు కేంద్రాలను జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్‌తో కలిసి రైతుల ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించిన తర్వాత 15 రోజులపాటు కాంటాలు వేయకపోవడంతో అకాల వర్షం సంభవించి రైతుల ధాన్యం తడిసి మొక్కలు వచ్చాయని ఈ నిర్లక్ష్యం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా కాంటాలు వేగవంతం చేసి రైతుల ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని కోరారు.

# కొత్తపల్లి మారయ్యకు నివాళులర్పించిన కస్తూరి శ్రీచరణ్

చండూరు,29ఏప్రిల్,(ప్రభాతవార్త):



మహబూబ్‌నగర్ ఎస్పీ కొత్తపల్లి నర్సింహ తండ్రి కొత్తపల్లి మారయ్య ఇటీవల మరణించగా ,శనివారం కొండాపురం గ్రామంలో ని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన దశదిన కర్మ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ పాల్గొని , మారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య, నవీన్‌రెడ్డి,వీరమళ్ల కార్తీక్ గౌడ్, ఇరిగి శివ, గిరిశివ, తదితరులు పాల్గొన్నారు.

# 138వ మేడేను ఘనంగా జరుపుకోవాలి

*హుజూర్‌నగర్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో మే 1న జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలని, గేట్ మీటింగ్‌లు పెట్టి ఐఎఫ్‌టియు అనుబంధ హమాలి కార్మిక సంఘం విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మేకల నాగేశ్వర రావు పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి పాలన కొనసాగిస్తుంది. మాటల్లో జాతీయత, దేశభక్తి గురించి కబుర్లు చెపుతూ ఆచరణలో దేశ విధ్వంసకర విధానాలను అమలు చేస్తుంది. సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా స్వదేశీ, విదేశీ కార్పోరేటర్లకు అప్పగిస్తుంది. కోవిడ్‌తో కార్మికుల, సామాన్యుల బతుకులు అతలాకతలమైనా వారిని ఆదుకోకుండా అమానుషంగా వ్యవహరించింది.



డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచింది. ఉపాధి, నిరుద్యోగం, అధికధరలు, అసమానతలు, ఆరోగ్య రక్షణలాంటి సమస్యలను పట్టించుకోకుండా మరింత తీవ్రరూపం దాల్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరించింది. సామాన్యులపై భారం మోపి, సంపన్నులకు వరాలిచ్చి తన పెట్టుబడిదారీ విధానాన్ని బహిర్గతం చేసుకుంది బిజెపి ప్రభుత్వం. అందుకే 138వ మేడేను బిజెపి ఆధ్వర్యంలోని మోడీ విధానాలకు వ్యతిరేకంగా జరుపుకోవాలని, కార్మికరంగం సంఘటితమై చైతన్యవంతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ అధ్యక్షులు పార్ధనబోయిన గురవయ్య, ప్రధాన కార్యదర్శి మన్నెం పెదనాగేశ్వరరావు, రాజు, కేశవ్ పటేల్, ముఖేష్ పటేల్, చిన్న నాగేశ్వరరావు, వీరయ్య, గణేష్, పందిపోటు రవి,వీరయ్య, ప్రేమ్‌చంద్, ప్రదీప్, జోగేందర్, ప్రభుదాసు తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో ప్రభుత్వ భూములలో ఇంటిస్థలాలు మంజూరు చేయాలని గత 61 రోజులుగా నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షకు శనివారం మానవహక్కుల వేదిక మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మానవహక్కుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చింతమళ్ల గురవయ్య, ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వీరస్వామి, జిల్లాఉపాధ్యక్షుడు అద్దంకి దశరథ, సహాయ కార్యదర్శి రోశయ్య, వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, జ్వాలలు పాల్గొని మాట్లాడుతూ సర్వేనెం.263లో 2 ఎకరాల 9 కుంటలు, సర్వేనెం.254లో 3 ఎకరాల 32కుంటలు భూమి ఉన్నట్లు మొత్తం 6 ఎకరాల 1 కుంట ప్రభుత్వ భూమి ఉందని, ఇండ్లు లేని నిరు



పేదలకు 121గజములు ఇంటి స్థలం కేటాయించి డబల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు వేముల రామ్మూర్తి, ఇంజమూరి జానయ్య,టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్యలు పాల్గొని ఇంటి స్థలాలు దక్కేంత వరకు మీ వెంటే ఉంటామన్నారు.

# ధాన్యం... ధైన్యం కొనుగోలు కేంద్రాల్లో కొరవడిన పర్యవేక్షణ

### చేతులెత్తేసిన నిర్వాహకులు, లారీలకు డబ్బులు ఇస్తేనే ధాన్యం ఎగుమతులు చోద్యం చూస్తున్న అధికారులు,

*త్రిపురారం, ఏప్రిల్29, ప్రభాతవార్త:*

రైతులు ఎన్నో వ్యయ ప్రయాసాలా కోర్చి, ఆరుగాలం శ్రమించి యాసంగిలో పండించుకున్న ధాన్యానికి రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ఐకెపి పాక్స్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు రైతులు పడుతున్న అవస్థలు కన్నీళ్ళు తెప్పిస్తున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో 10, పాక్స్ ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలను గత 20రోజుల క్రితం ఏర్పాటు చేశారు. కేంద్రాలు ప్రారంభించనప్పటికి కొద్దిరోజులు మిల్లుల కేటాయింపు జరగకపోవడంతో కొనుగోళ్ళలో జాప్యం ఏర్పడింది. బాలారిష్టాలు దాటి కొనుగోలు ప్రారంభించడంతో రైతులకు ఓటిపి పేరుతో మరో గుడి బండ తగులుతుంది. నాణ్యత ప్రమణాల చూసిన తరువాత నిర్వాహకులకు రైతు వారిగా ఓటిపిలు నిర్ధారించుకొని, సీరియల్‌గా కాంటాలు వేయాల్సిన ఉండగా, నిర్వాహకులు, అధికారుల సమన్వయ లోపంతో ఆరకొర కాంటాలు వేసిన ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైన లారీలను సంబంధిత అధికారులు నిర్వాహకులు ఏర్పాటు చేయాల్సి ఉండగా వారు ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకపోవడంతో రైతులే సొంతంగా 1500నుండి 2000 వరకు చెల్లిస్తేనే ధాన్యం ఎగుమతులు జరుపుతూ రైతులు నెత్తిపై అదనపు భారాన్ని మోపారు. దీనిపై రైతులు





చేపట్టిన ఆందోళన జిల్లా ఉన్నతాధికారులకు తాకడంతో ఇటీవల కొనుగోలు కేంద్రాల్ని పరిశీలించిన జిల్లా పౌరసరఫరాల అధికారి డబ్బులు ఇస్తేనే లారీలు వస్తున్నాయనే విషయం తన దృష్టికి వచ్చిందని అలాంటి ఘటనలు పునరావృతమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అయినప్పటికి లారీల తరలింపులో డబ్బులు వసూళ్ల పర్వానికి తెర పడలేదు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక రైతులకు అవసరమైన టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్వాహకులు రైతుల ధాన్యం నాణ్యతను పరిశీలించి ఇచ్చిన గ్రేడింగ్‌తో ట్రక్‌షీట్స్ ఇవ్వగా, మిల్లరు కొర్రితో ఎక్కువ శాతం కామన్ గ్రేడ్‌గా మిల్లర్లు దిగుమతి చేసుకోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు మిల్లర్లు సహకరించకపోవడంతో నిర్వాహకులు చేతులెత్తేయడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పేరుకుపోయాయని పలువురు రైతులు నుండి ( 134903) బస్తాల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంకా సుమారు 74043 బస్తాల ధాన్యం కాంటాలు వేయాల్సి ఉండగా సకాలంలో లారీలు లేక పోవడంతో కాంటాలు ఆలస్యం అవుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు కొనుగోలు కేంద్రాల్ని స్వయంగా పరిశీలించి సమస్యలు తెలుసుకొని కాంటాలు వేయించడం వేసిన వాటిని తరలించడం, లారీల అక్రమ వసూళ్లను నిలువరించిరైతుల్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. రూ. 1500 ఇచ్చినా మూడు రోజుల తర్వాత లారీ వోచ్చింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఐకెపి కేంద్రంలో పోసిన ధాన్యం తడుస్తుందనే భయంతో లారికి రూ. 1500 చెల్లిస్తేనే తన 580 బ్యాగులను కాంటవేసి లారికి లోడు చేసినట్లు మండల కేంద్రానికి చెందిన షేఖ్ మదార్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాహకులు రితులనుండి ధాన్యం వసూలు చేసినట్లు ఆయన తెలిపారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం

*నడిగూడెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి శనివారం విరాళం ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన రేపాల పురుషోత్తం ఉషారాణి దంపతులు రూ. 25 వేలు విరాళం అందజేసినట్లు మందిర ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు.



## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

ఎస్సీ కార్పోరేషన్ సహకారంతో నిరుద్యోగ యువతీ యువకులకు మెడికల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ సెంటర్ ఫర్ నర్సస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్.సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ యువతీ యువకులు 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు కలిగిన వారు మెడికల్ కోర్సులు ఉచితంగా నేర్చుకోవడానికి అర్హులని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచితవసతి, భోజన సదుపాయం కల్పిస్తారని చెప్పారు. ఆస్పత్రుల్లో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, ఎమర్జన్సీ మెడికల్ టెక్నిషియన్, ఫార్మసీ అసిస్టెంట్,డెంటల్ అసిస్టెంట్ కోర్సులు చేయాలనుకున్నవారు 10వ తరగతి చదివి ఉండాలని, డయాలసిస్ టెక్నిషియన్ కోర్సు చేసేవారు ఇంటర్ చదివి ఉండాలన్నారు. పై అన్ని కోర్సుల శిక్షణకాలం మూడు నెలలు ఉంటుందని, నిర్వాహకులు సిహెచ్. సైదులు సెల్: 9848581100, 9059902355 నెంబర్లకు సంప్రదించవలసిందిగా తెలిపారు. శిక్షణ సూర్యపేట, మిర్యాలగూడలలో ఉంటుందని తెలిపారు. దరఖాస్తులు మే 1 వరకు అందజేయాలని కోరారు.

## మిర్యాలగూడ మార్కెట్ కమిటి చైర్మన్ మాదిగలకు కేటాయించాలి

*దామరచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

ఎస్సీ రిజర్వ్‌డ్ ఉన్న మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవిని మాదిగలకు కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చందాల శంభయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు చైర్మన్ పదవి కేటాయించాలని కానీ కొంతమంది అగ్రకుల నాయకులు తమ చెప్పుచేతల్లో ఉన్న ఎస్సీ కులంలో మరో వర్గానికి చెందిన నాయకుడికి చైర్మన్ పదవి కట్టబెట్టేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని, చైర్మన్ పదవి ఖాళీ అయి చాలా రోజులు గడుస్తున్నా చైర్మన్ పదవికేటాయించేందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారని, దళితుల పట్ల, ముఖ్యంగా మాదిగల పట్ల అధికార పార్టీ నాయకులు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. అగ్రకుల నాయకులు చెప్పు చేతల్లో ఉన్న ఒక వ్యక్తికి కట్టబెట్టాలని చూస్తే మాదిగలు చూస్తు ఊరుకోరని తమ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో అవసరమైతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా విష్ణుసహస్ర నామ పారాయణములు

*మేళ్ళచెరువు ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, పల్లకీసేవలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపిడివో

*దామరచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

మండలంలోని వాడపల్లిలో శనివారం కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో జానయ్య ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీల వివరాలను, పనుల తీరును పూర్తిగా పరిశీలించారు. ఉపాధి కూలీల ఇబ్బందులు, సౌకర్యాలపై వివరాలు సేకరించారు. ఆయన వెంట ఎంపివో మోసిన్ అలీ, ఏపివో నాగేశ్వరరావు, కిషన్‌నాయక్ తదితరులున్నారు.



## జేపీఎస్‌లను రెగ్యులేషన్ చేయాలి

*పెన్‌పహాడ్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:*

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల, జేపీఎస్ విధానాన్ని రెగ్యులేషన్ చేయాలని ఆ సంఘం మండల అద్యక్షులు దారావత్ రమేష్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి వారు చేపట్టిన నిరవదిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ప్రొపేషన్ పిరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ సర్వీస్ రెగ్యులేషన్ చేయకపోవడంతో రాష్ట్ర కమిటీని పిలుపుమేరకు నిరవధిక సమ్మె చేపట్టామన్నారు. ఇచ్చిన నాలుగు డిమాండ్లు నెరవేర్చాలని తెలియజేశారు. ఈ సమ్మెకు పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా నాయకులు దనియాకుల శ్రీనివాస్ మద్దుతు తెలిపారు. మద్దుతు తెలిపిన వారిలో శ్రవణ్, వెంకటయ్య, నరేస్, సైదులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వై. బారతి, సతీష్, జాని, శివ, సోమయ్య, చంద్రశేఖర్, విజయ్, కవిత, లావణ్య, అఖిల్, సంజయ్, జార్జి, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

మునగాల, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపిస్తూ మృతి చెందిన ముదిరెడ్డి ఆదిరెడ్డి 26వ వర్ధంతిని మండల పరిధిలోని కొక్కిరేణి, నర్సింహులగూడెం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం, చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో అమరులైన వారి ఆశయాలు సాధించాలన్నారు. ప్రజా సమస్యలపై ఆదిరెడ్డి రాజీలేని పోరాటం చేశారన్నారు. మునగాల పరగణాలో చేపట్టిన ఎన్నో ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఆదిరెడ్డి ఆశయసాధన కోసం వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి



చందా చంద్రయ్య, దేవరం వెంకటరెడ్డి, రాపోలు సూర్యనారాయణ, సైదా, విజయలక్ష్మి, స్టాలిన్‌రెడ్డి, కొండారెడ్డి, సతీష్, అబ్రహాం, గామయ్య, గురవయ్య, వెంకటరెడ్డి, ఈదయ్య, వెంకన్న, రేఖ లింగయ్య, నందిగామ సైదులు, రావులపెంట వెంకన్న, శంభయ్య, ఇంటూరి హుస్సేన్, శేషగిరి, వట్టెపు చిన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయాలి

కోదాడ టౌన్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



మే 1వ తేదీన జరిగే 139వ మేడే వేడుకలను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం బాలాజీనగర్ ఎన్‌డబ్ల్యుసి గోదాం హమాలీల యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 1867లో ఇంగ్లండ్‌లో మొదటిసారిగా కార్మిక సంఘం ఏర్పడిందని, అమెరికా దేశంలోని చికాగో నగరంలో పని గంటల విధానానికై పోరు సలిపిన అమరవీరుల త్యాగ ఫలితమే ఎనిమిది గంటల పని విధానం వచ్చిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణ పేరుతో కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులంతా మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు భూక్యా పాపానాయక్, దీరావత్ సైదా, శ్రీనునాయక్, లింగయ్య, వెంకటేశ్వర్లు, రవి, పెరుమాళ్ల కొండలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్

మునగాల, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండవ రోజు కొనసాగింది. పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎల్. శ్రీను మాదిగలు, అధికార ప్రతినిధి పాతకోట్ల నాగరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ జీవో జారీ చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ సుధాకర్, రజిత, ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, కోశాధికారి బ్రహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు పచ్చిపాల వెంకటేశ్వర్లు, దొంగరి సైదులు, అనిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బిటెక్ విద్యార్థినిలకు స్ట్రక్చర్డ్ క్వెరీ లాంగ్వేజ్ పై ఆరు రోజుల పాటు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. టాస్క్ నిపుణుడు పి. వంశీధర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించుకునేందుకు నైపుణ్యాలను, మెళకువలను విద్యార్థినిలకు బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కబంధ హస్తాల్లో బందీ కాబోతున్న భారతదేశం

కోదాడ టౌన్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, అడ్డగోలుగా పెరుగుతున్న ఇంధన ధరలు, నిత్యావసరాల ధరలు చూస్తుంటే భారతదేశం కార్పోరేట్ శక్తుల కబంధ హస్తాల్లో బందీ కాబోతుందని, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉన్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మే 1 నుండి 7వ తేదీ వరకు మేడే వారోత్సవాలను నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ, ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు వాడవాడలా ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉద్యమాలు, సమరశీల పోరాటాలకు సిద్ధమయ్యే సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్,రైతు సంఘం జిల్లా నాయకులు బొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భోజన వసతి కార్యక్రమాన్ని ప్రారంభించిన కందుల మధు

కోదాడ రూరల్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఒయు జెఎసి అధ్యక్షుడు కందుల మధు అన్నారు. శనివారం స్థానిక బాపూజీ శాఖ గ్రంథాలయంలో 24వ రోజు భోజన వసతి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగులు ఆత్మ విశ్వాసం పెంపొందించుకుని పరీక్షలకు సిద్ధమై విజయం సాధించాలన్నారు. దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగు లకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత నేడు పేపర్ లీకేజీతో అనేక విధాలుగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఇటువంటి సమయంలో వారికి భరోసా ఇవ్వాలన్నారు. దూర గ్రామాల నుండి వచ్చి కోదాడ గ్రంధాలయంలో ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి భోజన వసతి కల్పించిన తనకు తోచిన సహకారం అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కొండమీది గోవిందరావు, బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు

కోదాడ టౌన్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)



మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో నీటి ఇబ్బందులు ఉన్నాయని, సమస్యను పరిష్కరించాలని వార్డుకు చెందిన మహిళలు మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆమె ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో నల్లాను ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక మహిళలతో కలిసి ఆమె నల్లాను ప్రారంభించారు. సమస్యను చెప్పిన వెంటనే స్పందించిన సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్మన్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోణం మమత, రాజ్యం, సైదమ్మ, పాపమ్మ, రేణుక, విజయలక్ష్మి, పద్మ, జ్యోతి, నిర్మల, సునంద, తాడేపల్లి గోవిందరావు, కాశంగి రామారావు, ఒరుగంటి సత్యనారాయణ, యాదా సుధాకర్, పోలిశెట్టి బ్రహ్మం, చలిగంటి వెంకట్, చల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చీ

## జేఈఈ మెయిన్స్‌లో రేస్ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

జేఈఈ మెయిన్స్‌లో రేస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించిన సత్తా చాటారని వాగ్దేవి విద్యా సంస్థల చైర్‌పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రేస్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాలకు చెందిన కె. మహాలక్ష్మి 1180 ర్యాంకు, సాయిదీపిక 1914, సురేష్‌రెడ్డి 3289, రామ్‌చరణ్ 3466, మహర్షి 3635, సానియా 4624 ర్యాంకులను సాధించినట్లు ఆమె తెలిపారు. వీరితో పాటు మరో 20 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆమె తెలిపారు. పేద విద్యార్థులకు ఈ కళాశాలలో కార్పోరేట్ తరహాలో విద్యను అందిస్తూ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, డీన్ రామకృష్ణ, త్రివేణి కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ మధు, అధ్యాపకులు విజయ్‌కుమార్, నరసింహారెడ్డి, ఎంజిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత సమావేశం

అనంతగిరి, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి సత్యనారాయణ, ఎల్‌డిఎం బాపూజీ పాల్గొని మహిళలకు ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మి, సీసీ లక్ష్మి, వీవోఏలు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండవ రోజుకు చేరింది. నడిగూడెంలో సమ్మె చేస్తున్న కార్యదర్శుల దీక్షా శిబిరాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్రభుత ్వం వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలన్నారు. ఈ కార ్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అనిల్‌కుమార్, సతీష్‌కుమార్, పృధ్వీ, లింగారెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.

## అమరుల ఆశయాలు సాధించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



ప్రజా ఉద ్యమాల్లో అమరులైన వారి ఆశయాలు సాధించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. కామ్రేడ్ ఆదిరెడ్డి 26వ వర్ధంతి సందర్బంగా శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజా సమస్యలపై ఆదిరెడ్డి రాజీలేని పోరాటం చేశారన్నారు. మునగాల పరగణాలో చేపట్టిన ఎన్నో ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో బృందావనపురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, నాయకులు కొరట్ల శ్రీనివాస్, సత్యం, వీరస్వామి, ప్రసాద్, బాబు, వెంకన్న, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

*నడిగూడెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థాన పంచమ వార్షికోత్స వ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిగా వించారు. మే 1వ తేదీన అఖండ హరే రామ సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి, 2వ తేదీన ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ, బాలబోగంతో వార్షికోత్స వ వేడుకలు ప్రారంభమవుతాయి. రక్షాబంధన, అభిషేకాలు, హోమాలు, శాంతి కళ్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు వార్షికోత్స వ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

## బోనాల శ్రీను మృతి తీరనిలోటు

*మునగాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన బోనాల శ్రీను మృతి వారి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. శనివారం మృతుడి నివాసంలో శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, గ్రామస్తులు బాలెబోయిన ఉపేందర్, సామేల్, చేగొండి శ్రీను, బొల్లెద్దు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాధులపై వెంటనే స్పందించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



గ్రామాల్లో వివిధ సంఘటనలకు సంబంధించి వచ్చిన ఫిర్యాధులపై వెంటనే స్పందించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు మునగాల సిఐ వీర రాఘవులు అన్నారు. శనివారం నడిగూడెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లలో భాగంగా ఒక్కొక్క కానిస్టేబుల్‌కు ఒక్కొక్క గ్రామాన్ని దత్తత చేసినట్లు పేరొ ్కన్నారు. కానిస్టేబుళ్లు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకోవాలన్నారు. సంఘటనలకు సంబంధించి ఫిర్యాధులు గ్రామ పోలీస్ ఆఫీసర్లకు ఇవ్వాలన్నారు. ఫిర్యాధులపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినప్పుడే పోలీస్ వ్యవస్థ బలోపేతం అవుతుందని భాదితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం. ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయితీ కార్యదర్శుల సమ్మె

*అనంతగిరి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్, అవుట్ సోర్సి ంగ్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె శనివారం రెండవ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు సీనియర్ పంచాయితీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జూనియర్, అవుట్ సోర్సి ంగ్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పంచాయితీ కార్యదర్శుల జిల్లా జేఏసి అధ్యక్షుడు అబ్దుల్ ఫరీద్, శ్రీనివాసరెడ్డి, గోపి, శ్రీనివాస్, శ్రీకాంత్, త్రివేణి, గురులక్ష్మి, మౌలానా, రజిత, సునీత, స్వాతిశ్రీ, వెంకటేష్, అజ్మత్‌అలీ, అక్షయ్‌తేజ తదితరులు పాల్గొన్నారు. పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు శాంతినగర్ గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి మద్దతు తెలిపి ఖర్చుల నిమిత్తం రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా పంచాయితీ కార్యదర్శులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీపీ చొరవతో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

*అనంతగిరి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు చొరవతో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత 20 రోజుల నుండి ఐకెపి కేంద్రాన్ని ఏర్పాటు చేసి తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విన్నవించినప్పటికీ అధికారులు సమయాభావం వలన ఏర్పాటు చేయలేమని తెలపడంతో రైతులు ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లును ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరడంతో అధికారులతో మాట్లాడి ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఈ సందర్బంగా రైతులు ఎంపిపికి ధన్యవాదాలు తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపితో పాటు తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఏపీఎం లక్ష్మి సందర్శించి తనిఖీ చేసి రైతుల సమస్యలను పరిష్కరించారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

*బీబీనగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



గోవాలోని పనాజిలో మే 1 నుంచి నిర్వహించే 13వ సాఫ్ ్టబాల్ ఫెడరేషన్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు బీబీనగర్‌లోని సైనిక మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన జి.మమత ఎంపికయ్యారు. ఇటీవల కోటీలోని మహిళా విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 23 నుంచి ఎంపిక పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు కళాశాలకు చెందిన విద్యార్థిని మమత ఎంపిక కావడం, ఇందుకు కృషి చేసిన క్రీడా ఉపాధ్యాయులు స్వప్నలను కళాశాల ప్రధానాచార్యులు డా॥రామక పాండురంగశర్మ అభినందనలు తెలిపారు.

## కరపత్రాల ఆవిష్కరణ

*నడిగూడెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మే 1వ తేదీన మండల వా ్యప్తంగా మేడే ఉత్స వాలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మండల కార్యదర్శి వేపూరి సుధీర్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నడిగూడెంలో ఐఎన్‌టియుసి కరపత్రికలను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడు తుందన్నారు. కార్మికులను ఆదుకోవడంలో పీఎం మోదీ, సీఎం కెసిఆర్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మల్లిఖార్జున్, గుండు లింగరాజు, బొడ్డు గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీరామ్, శ్రీను, లక్ష్మయ్య, మౌలానా, జానీ, విజయ్, చారి, వంశీ, గోపాల్, మధు, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూడలేని కళ్లున్న కబోదులు కాంగ్రెస్ నాయకులు

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేని కళ్లున్న కబోదులు కాంగ్రెస్ పార్టీ నాయ కులని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ నల్లగొండ పట్టణంలో జరిగిందిన నిరుద్యోగుల సభ కాదని కేవలం కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సభ అన్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థిరత్వం, మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఉదయం బిఆర్ఎస్‌తో, మధ్యాహ్నం కాంగ్రెస్, సాయంత్రం బిజెపితో మంతనాలు చేసింది వాస్తవం కాదా అని, దానికి ప్రత్యక్ష సాక్షులు వేదికపై ఉన్న వారేనని విమర్శించారు. అనవసరం బిఆర్ఎస్ నాయకులతో, జిల్లా మంత్రిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కమీషన్లు తీసుకున్ని కాంగ్రెస్ నాయకులు వదిలేసిన ఉదయ సముద్రం ప్రాజెక్టును మేము పూర్తి చేశామని, ఇంకో పది రోజుల్లో ఉదయ సముద్రంలోకి నీళ్లు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దత్తతతో నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు వాళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశామని, కాలువలకే పరిమితమైన ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్ఎస్‌పి, డిండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుని తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందంటే కేవలం కెసిఆర్ పాలనా దక్షతతోనే సాధ్యపడిందన్నారు. అభివృద్ధి నిరోధకులు అయిన కాంగ్రెస్, బిజెపి నాయకులకు రాబోయే ఎన్నికలోప్ల తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలననే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మునుగోడు సమగ్ర అభివృద్ధికై సిపిఐ ఆద్వర్యంలో ఈ నెల 4న చండూరు మండల కేంద్రంలో చేపట్టిన బహిరంగ సభకు అదిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి జయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి కోరారు. ఈ సందర్బంగా స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, రొండి నర్సి ంహా, నీళ్ల భిక్షపతి, ఎస్ఎ.రహమాన్, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, బోయ మంకులు, బుచ్చయ్య, దాసరి యాదయ్య తదితరులున్నారు.

# నిరుద్యోగుల సభ కాదు..కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సభ

## శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి

ప్రభాతవార్త-నల్లగొండ

శుక్రవారం నల్లగొండ పట్టణంలో జరిగింది నిజమైన నిరుద్యోగుల సభ కాదు..కేవలం కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సభ అని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి ఎద్దేవా చేశారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ సభలో ముూతులు ముద్దాడుకుంటున్నాయి. కాళ్లు తన్నుకుంటున్నాయి. కౌగిలింతలు, కపట ప్రేమలు అన్ని కనిపించాయని అన్నారు. జరిగిన సభలో సిగ్గు ఎగ్గూ లేకుండా బట్టకాల్చి మీద వేసి కార్యక్రమం నేతలు చేశారు. భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థిరత్వం, మతిస్థిమితం లేని వ్యక్తి. ఉదయం బిఆర్ఎస్‌తో, మధ్యాహ్నం కాంగ్రెస్, సాయంత్రం బిజెపితో మంతనాలు చేసింది వాస్తవం కాదా? దానికి ప్రత్యక్ష సాక్షులు నిన్న వేదికపై ఉన్న వారేనని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిజెపికి ఓటు వేయమనిచెప్పింది వాస్తవం కాదా? 2004 అసెంబ్లీ ఎన్నికల్లో గుత్తా సుఖేంధర్ రెడ్డిని ఓడించానని గొప్పలు చెప్పుకుంటున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి 2018లో నా శిష్యుడు, నాతమ్ముడు కంచర్ల భూపాల్‌రెడ్డి చేతిలో ఎందుకు ఓటమి పాలయ్యాడో చెప్పాలన్నారు. ఆయన కుటుంబ సభ్యులను సైతం గతంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఓడించారనీ గుర్తు చేశారు. అనవసరముగా బిఆర్ఎస్ నాయకులపై, జిల్లా మంత్రిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు. నిరుద్యోగుల సభ వేదికపై ఉన్న కోమటిరెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి వందలాది కోట్లకు అధిపతులే..నాకు ఐదు ఎకరాల భూమి లేదని మాయ మాటలు చెప్పే నేతలు హైదరాబాద్‌లో విల్లాలు, హైటెక్ సిటీలో భూముల సంగతి గురించి చెప్పాలని సవాల్ చేశారు. కమిషన్లు తీసుకొని కాంగ్రెస్ నాయకులు వదిలేసి వెళ్లిన ఉదయ సముద్రం ప్రాజెక్టును మేము పూర్తి చేశాం. ఇంకో పదిరోజుల్లో ఉదయ సముద్రంలోకి నీళ్లు వస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దత్తతతో నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు వాళ్లకు కనిపించడం లేదా అన్నారు. నల్లగండ, సూర్యాపేట జిల్లాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. కాలువలకు పరిమితం అయిన ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్ఎస్‌పి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దని తెలియజేశారు. దాదాపు రూ.40వేల కోట్లతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు పూర్తయిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును వచ్చే 15రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. తుంగతుర్తి, కోదాడ, ధర్మారెడ్డి, పిళ్లైపల్లి కాలువలను కాంగ్రెస్ హయాంలో కోమటిరెడ్డి కాం ట్రాక్ట్ తీసుకొని మధ్యలో వదిలేసిన మాట వస్తావం కాదా..అట్టి



ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం పూర్తిచేసి సాగునీటిని అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కి దక్కిందని తెలిపారు. 65వేల కోట్లతో రైతులకు రైతుబంధు ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రమేనన్నారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాలకు 10వేలు ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐటి మంత్రిగా మూడు సంవత్సరాలు పనిచేశారు. ఆయన నల్లగొండ ఐటి తీసుకురాలేకపోయారు. కానీ కెటిఆర్ ఐటి మంత్రిగా నల్లగొండకి ఐటి తీసుకువచ్చారు. త్వరలోనే ఐటి టవర్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుంది. మన పక్కన ఉన్న రాష్ట్రాల్లో కేవలం 15 క్వింటాల ధాన్యం మాత్రమే కొంటున్నారు. కానీ మనరాష్ట్రంలో పండిన ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికి తలమానికంగా నిలిచాయి. కళ్లు ఉండి చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి ఉంది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం అభివృద్ధి చేశారు. ఇప్పుడు ఎంత అభివృద్ధి జరుగుతుందో వాళ్లు ఆత్మ విమర్శ చేసుకోవాలి. కాంగ్రెస్ నాయకులకు అధికార యాస తప్ప మరొకటి లేదు. ఎప్పుడు అధికారంలోకి వద్దామా..ఎప్పుడు ఈరాష్ట్రాన్ని దోచుకుందామా అనే ఆలోచన తప్ప కాంగ్రెస్ నేతలకు వేరే ఆలోచనలేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల చేతికి అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన ఇస్తారు మాదిరిగా అవుతుంది అని ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ఒకే వేదికపై కూర్చోలేని వారు, ఒక్కరితో ఒక్కరు మాట్లాడుకోలేని వారు, ఒక్కటికి ఒక్క మాటమీద ఉండలేని వారు మీరు అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉందా? ఆత్మ విమర్శ చేసుకోండి అని సూచించారు. కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకొని తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉంది అంటే అది కేవలం కెసిఆర్ పాలన దక్షతతోనే. అభివృద్ధి నిరోధకులు అయిన కాం గ్రెస్, బిజెపి నాయకులు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరుతున్నాం. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలననే తెలంగాణ శ్రీరామరక్ష అన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాలు లేకుండానే పనులు

- ఏకపక్ష నిర్ణయాలతో దెబ్బతింటున్న కౌన్సిలర్ల మనోభావాలు
- అదనపు కలెక్టర్ ఎదుట విపక్ష కౌన్సిలర్ల గోడు





నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీలో కౌన్సిల్ తీర్మానాలు లేకుండానే పనులు చేపడుతూ నిధులు విడుదల చేసుకుంటూ కౌన్సి లర్లను అవమానపరుస్తూ మనోభావాలను దెబ ్బ తీస్తున్నారని విపక్ష కౌన్సిలర్లు జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కే శవ్‌పాటిల్ ఎదుట ఆవేదన వెలిబుచ్చారు. శనివారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశా నికి జిల్లా అదనపు కలెక్ట ర్ హేమంత్ కేశవ్‌పాటిల్ హాజ రయ్యారు. అనివార్య కారణాల వలన సమావేశం వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ నీలిగొండ వెంకటేశ్వర్లు ప్రకటించగా అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులు, సి బ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. సమావేశం అనంతరం ఆయన తిరిగి వెళుతుండగా విపక్ష కౌన్సిల్ సభ్యులు కొణతం చినవెంకటరెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నూకల సుగుణ మ్మ, కొదమగుండ్ల సరితలు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మున్సిపాల్టీ సర్వసభ్య సమా వేశంలో అ వసరమైన సమస్యలు ఎజెండా లో పెట్టకుండా అనవసరమైన సమస్యలు ఎజెండా చేరుస్తారని, ఎజెండా రూపొంది ంచే సమయంలో కౌన్సిలర్ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోక పోవడంతో కౌన్సిలర్లు తమ వార్డులోని సమస్య లు పరిష్క రించుకోలేకపోతున్నారన్నారు. కౌన్సి లర్లను పరిగణనలోకి తీసుకోకపోవడం వలన ఏ పనులు ఎక ్కడ జరుగుతున్నాయో, ఏ నిధులు ఎక్కడ వినియోగిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు ఏకపక్ష నిర్ణయాలతో కౌన్సిలర్ల మనోభావాలు దెబ్బతిం టున్నాయని సమావేశంలో తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం తాము కౌన్సి లర్లుగా ఎందుకు ఎన్నికయ్యామని ప్రశ్నించారు. గ్రామపంచాయితీ ఉన్నపుడు ఉన్న పారిశుధ్య సిబ్బందే అదే సంఖ్యలో పనిచేస్తున్నా రని వార్డులు పెరిగినప్పటికీ పారిశుధ్య సిబ్బంది నియా మకాలు జరగకపోవడంతో పారిశుధ్య సమస్యలు పేరుకు పోయాయని, మురుగు కాలు వలు కంపుకొడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నూతనంగా పారిశుధ్య సిబ్బం ది నియామకాలు చేపట్టాలని కోరినప్పటికీ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో నూత న వెంచర్లకు అనుమతు లిచ్చారని, మున్సిపాల్టీకి రావల్సిన భూమి వివరాలు కౌన్సిల్ సమావేశంలో వివరించడం లేదన్నారు. పట్టణ శివారులో స్వాగత బోర్డులు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యు ల పేర్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని గతంలో తీర్మానాలు చేసినప్పటికీ పలుమార్లు సమావేశం దృష్టి కి తెచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. మున్సిపాల్టీ పరిధిలో మౌలిక వసతులకు నిధు లు కేటాయించకుండా అవసరం లేని పనులకు నిధులు కేటాయిస్తున్నారని ఆరో పించారు. నేడు జరగాల్సిన మున్సి పల్ సర్వసభ్య సమావేశాన్ని ఏకపక్షంగా వాయిదా వేశారని, నిర్ణయించిన సమావేశానికి కొద్ది నిమిషాలు ఆలస్యం గా వచ్చినప్పటికీ సమా వేశాన్ని వాయిదా వేశారని, గతంలో సమావేశ సమయానికి హాజరైనప్పటికీ ఆలస్యంగా ని ర్వహించిన సంఘటనలు ఉనా ్నయని అదనపు కలెక్టర్ దృష్టికి తెచా ్చరు. ప్రతి సమావేశానికి పాత్రి కేయులను అను మతించాలని కోరారు. అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ మాట్లాడుతూ విపక్ష సభ్యులు సకాలంలో హాజరై తే సమావేశం వాయిదా పడేదికాదని మున్సిపాల్టీ పరిధిలోని సమ స్యలను సమావేశం దృష్టికి తెచ్చి పరిష్కరించుకో వాలన్నారు.

# సాదాసీదాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

## విద్య, వైద్యం, పర్యాటక హబ్‌గా నల్లగొండ

## మే 15న జిల్లాకు కేటీఆర్ రాక

## రూ. 713 కోట్లతో అభివృద్ది పనులకు శంఖుస్థాపనలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



నల్లగొండలోఅన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, విద్య, వైద్యం, పర్యాటక హబ్‌గా నల్లగొండ కాబోతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్ యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత పాలకులు నల్లగొండను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కేంద్రం నిధులను సక్రమంగా వినియోగించుకోవడంలోనూ విఫలమయ్యారన్నారు. విచ్చిన్నమైన డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చి 90 శాతం పనులను పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలినాళ్లలోనే రూ. 4.20 కోట ్లతో వాహనాలు, శానిటైజేషన్ మెటీరియల్‌ను కొనుగోలు చేసి ప్రతి వార్డుకు కేటాయించామన్నారు. నల్లగొండలో రెండవ పైప్‌లైన్ ద్వారా డే బై డే నీళ్లు ఇస్తున్నామని, త్వరలోనే ప్రతి రోజు మంచి నీటి సరఫరా చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్కుల అభివృద్ధితో పాటు రోడ్ల విస్తరణ, మహనీయుల విగ్రహాలను ఏరా ్పటు చేయడం, 65 జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2040 విజన్‌తో పనిచేస్తున్నామని అప్పటి వరకు పది వేల కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ముందు చూపుతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి వైపు పరుగులు వేస్తున్నామన్నారు. మే 15వ తేదీన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్ నల్లగొండకు రానున్నారని, అదే రోజు పట్టణ అభివృద్ధికి రూ. 713 కోట్లతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇండస్ట్రియల్ జోన్, అర్బన్ ఏరియాగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని, కొంత మంది మాస్టర్ ప్లాన్ విషయంలో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రమణాచారి, వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, డీఈ రాములు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

నల్లగొండ పట్టణంలోని కతాల్‌గూడ బాలాజి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతులను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. అదే విధంగా పట్టణంలోని ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. నేటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు? ఎంత మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేశారు అనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలుపుల వివేకానంద మాట్లాడుతూ .. దశాబ్దాల కాలంగా ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తూ సమాజానికి నాలుగవ స్థంబంగా కొనసాగుతున్న తమకు నిలువ నీడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అద్దె భవనాల్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించలేని జీవనం సాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇల్లు లేదా ఇంటి స్థలం కేటాయిస్తామన్నారు. చట్ట సభ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్, జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్‌యాదవ్, ఎండీ ఇష్తియాక్, మూడుగుల శంకర్, ఎండీ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.



# చరిత్ర పుటల్లో బెల్లి లలిత చిరస్మరణీయం

**భువనగిరి, ప్రభాతవార్త :**

చరిత్ర పుటల్లో బెల్లి లలిత పేరు చిరస్మరణీయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కిమటీ సభ్యులు తంగేళ్ళపల్లి రవికుమార్ అన్నారు. శనివారం నాడు తెలంగాణ నాయకురాలు బెల్లి లలిత 49వ జయంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ఆమె చిత్రపటానికి కుటుంబసభ్యులు ప్రజాసంఘాలు నాయకులు కాంగ్రెస్ నాయకుల పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రావుల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తంగేళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ ..త ఎలంగాణలో నిరంకుశ వ్యవస్థ అమలువుతున్న సమయంలో బెల్లి లలిత తన పాటలతో అనేక మందిని చైతన్య పరిచారని, భువనగిరి గడ్డపై తాను గళమెత్తితే సాధారణ ప్రజల్లో సైతం పడికిలెత్తి జై కొట్టి వారి హక్కుల కోసం పోరాడాలనే ధైర్యాన్ని ఇచ్చారని అన్నారు. రానున్న కాలంలో బెల్లి లలిత కుటుంబానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బెల్లి లలిత కుటుంబసభ్యులు బెల్లి చంద్రశేఖర్, సీపీయం పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, వైఎల్ఎన్ఎస్ బ్యాంకు వైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద, వైఎల్ఎన్ఎస్ బ్యాంకు డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు, పుట్టా వీరేశ్‌యాదవ్, ర్యాకుల శ్రీనివాస్,సబంకార్ వెంకటేష్, బాత్క అశోక్, సురేష్‌యాదవ్, గుమ్మిడిల్లీ రమేష్, చందుపట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరిలో భారీ వర్షం అయోమయంలో రైతులు

## మద్దతు ధర లేని ధాన్యం

### మద్దతు ధర లేని ధాన్యం

**తిరుమలగిరి 29 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలో శనివారం కురిసిన వర్షానికి మార్కెట్లో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది. వాతావరణం మబ్బుగా ఉండడంతో ముందస్తుగా కొంతమంది రైతులు పట్టాలు తెచ్చుకోని ధాన్యం రాశులు తడవకుండా పట్టాలు కప్పుకున్నారు. కొంత మంది రైతులు ధాన్యన్ని అమ్ముకోని పోవడమే కదా అనుకోని పట్టాలు తెచ్చుకోకపోవడంతో మార్కెట్లో పట్టాలు ఇవ్వక ఇబ్బందులు పడే వారి ధాన్యం తడిసిపోయింది. పట్టాలు కప్పినప్పటికి వర్షను నీరు కింది నుండి వెళ్లి కింది భాగం తడిసి ముద్దయిపోయాయి. కొన్నిచోట్ల లోతట్టు ప్రాంతంలో ధాన్యం పోయడం వల్ల వర్షను నీటికి ధాన్యం కొట్టుకపోయింది. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. తడిసిన ధాన్యాన్ని మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్ ఖరీదుదారులతో మాట్లాడి రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసి కాంటాలు వేయాలని సూచించారు. ఖరీదుదారులు చైర్మెన్ మాటతో ఏకీభవించి ధాన్యం కొనుగోలు చేశారు. మార్కెట్లో క్వింటాకు గరిష్టం రూ.1749, కనిష్ట రూ.1410 ధర పలికింది. వర్షపు నీటికి ధాన్యం తడవడం వల్ల రైతులకు క్వింటాకు 100 నుండి 200 వరకు నష్టం వాటిల్లింది. ఏదేమైనప్పటికి ధాన్యం కొనుగోలు చేయడమే అదృష్టంగా రైతులు భావించారు. శనివారం మార్కెట్‌కు భారీగా దాన్యం వచ్చింది. గతంలో కంటే ఈరోజు 24533 బస్తాల ధాన్యం వచ్చింది.





**నేడు, రేపు మార్కెట్‌కు సెలవు :**

నేడు ఆదివారం రేపు సోమవారం మేడే సందర్భంగా మార్కెట్‌కు సెలవు ఉంటుందని సెలవు దినాలలో మార్కెట్‌కు రైతులు ఏలాంటి ధాన్యం తేవద్దని మార్కెట్ ఇన్‌చార్జి కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. రైతులు సరుకు తెచ్చిన యెడల ఆ బాధ్యత కమిషన్ దారుడే వహించాలని ఆయన తెలిపారు. మంగళవారం 2వ తేదిన ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మార్కెటలకు రైతులు ధాన్యం తీసుకరావాలని ఆయన తెలిపారు.

## వాసవీమాత జయంతి వేడుకలు

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త)**

ఆర్యవైశ్య కులదైవమయిన వాసవీ మాత జయంతి వేడుకలను నేడు మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో పట్టణ ఆర్యవైశ్య మహాసభ, మండల ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతి వేడుకలలో బాగంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయా సంఘాల బాధ్యులు తెలిపారు.అదే విధంగా నార్కట్‌పల్లి శివారులో జాతీయ రహదారిపై గల అమ్మలకోవెల దేవాలయంలో వాసవీ మాత ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, ఆర్థికంగా హార్థికంగా సహాయ సహకారాలను అందజేయాలని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొల్సాయి భాస్కర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, నిర్వాహకులు బిల్లకంటి శ్రీకాంత్ తదితర ఆర్యవైశ్య నాయకులు కోరారు.

## అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**తుంగతుర్తి 29 ప్రభాతవార్త**

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు. ఈ మేరకు వారు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండో రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో తాము శక్తి వంచన లేకుండా పని చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతిలో సైతం తాము ఎంతో ఉత్సాహంగా పాల్గొని గ్రామాలభివృద్ధికి కృషి చేశామన్నారు. సమ్మె మా హక్కు కాదని మా ఆవేదన మాత్రమే అని అన్నారు. తాము చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు వెంకటలక్ష్మి, కోశాదికారి కృష్ణ, శేఖర్, శ్రీధర్, నవీన్, జ్యోతి, సురేష్, లింగ, దత్తు, భీమారెడ్డి, నజీర్, శ్రీకాంత్, శ్వేతా, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**తుంగతుర్తి 29 ప్రభాతవార్త**



ఓటు హక్కుపై ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూర్యాపేట ఆర్డిఓ రాజేంద్రకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకుల ప్రతినిధులకు ఓటరు జాబితాపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితాలో చేపట్టే మార్పులు నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు. ఓటరు జాబితా మార్పుల ప్రక్రియలో వివిధ రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 316 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు తొలగించడం కోసం బిఎల్ఓల విచారణ అనంతరం తొలగించాలన్నారు. ఓటరు నమోదుగా ఎక్కువగా ఉన్న పోలింగ్ బూతులను గుర్తించి ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం అదనపు పోలింగ్ బూతులను ఏర్పాటు చేయాలన్నారు. ఈవిఎంలను పరిశీలించినప్పుడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులను పిలవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి ఏఆర్ఓలు రాజకీయ పార్టీల నుండి వచ్చే ఫిర్యాదులపై స్పందించాలన్నారు. ఓటరు జాబితా నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ఐలు మహమ్మద్ అలీ, రవిందర్‌రెడ్డితో పాటు వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలను కులాల వారిగా లెక్కించాలి

*తిరుమలగిరి 29 ప్రభాతవార్త*

జనాభా లెక్కలలో కులాల వారిగా లెక్కించాలని బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు కోరారు. శనివారం తిరుమలగిరి మండలలంలోని జలాల్‌పురం గ్రామంలో బిసి నాయకులతో కుల సంఘాల నాయకులతో కుల గణన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంప్రభు మాట్లాడుతూ జనాభా లెక్కల్లో కులాల వారిగా లెక్కలు సేకరించకపోవడం వల్ల బిసిలోని కులాలు విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో వెనకబడి పోతున్నారని చెప్పారు. దేశంలో ప్రతి దాని లెక్కలు ఉన్నాయి. ప్రతి సామాజిక వర్గానికి లెక్కలు ఉన్నాయి కాని బిసిలోని కులాలకు లెక్కలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 29 రాష్ట్రాలలో 17 రాష్ట్రాలు జన గణనలో కుల గణన చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మాణాలను పార్లమెంట్‌కు పంపడం జరిగిందని ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకవచ్చి బిసిలోని కులాలకు న్యాయం చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు ముత్తినేని హనుమంతు, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షులు దాచేపల్లి వెంకన్న, బొడ్డు సైదులు, వార్డు మెంబర్స్ అశోక్, శ్రీనివాస్, అంజయ్య, నలమాస శ్రీనివాస్, కిట్టయ్య, రాజీవ్, లింగయ్య, బ్రహ్మం, బిసి కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను వెంటాడుతున్న వర్షం

*తిరుమలగిరి 29 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలో శనివారం కురిసిన వర్షానికి రైతులు వరి ధాన్యాన్ని సెర్ప్ ఐకెపి కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. వర్షానికి రాశులు తడిసిన ధాన్యం పట్టాలు కప్పినప్పటికి కింద నుండి నీరు పోయి తడిసిపోయాయి. మళ్లీ వర్షం వచ్చే పరిస్థితి ఉండగా ధాన్యాన్ని ఆరబెట్టలేని పరిస్థితులు ఉండడంతో ధాన్యం మొలకెత్తాయి. కాంటాలు వేసిన కొన్ని బస్తాలు వానకు తడిసి ముద్దయ్యాయి. ఆకాల వర్షం ఈ రబీ సీజన్‌లో వడగండ్ల వాన ఆకాల వర్షం రైతులను వెంటాడుతుంది. వడగండ్ల వానకు రైతలు వరి పంట నేల రాలిపోగా మిగిలిన కొద్దిపాటి పంట చేతికోచ్చిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలలో ఆకాల వర్షంతో



తడిసిపోయి ధాన్యం మొలకెత్తితే మరింత నష్టం చేస్తుంది. ఈ రబీ సీజన్‌లో వడగండ్ల వాన ఆకాల వర్షంతో రైతులను కోలుకోకుండా దెబ్బ తీసింది. ఐకెపి కేంద్రాలలో పోసిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి లోడింగ్ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. లేకుంటే మరింత నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు దిగాలు చెందుతున్నారు.

# రైతులను దోచుకుంటున్న సెర్ఫ్ కేంద్రం నిర్వాహకులు

*తిరుమలగిరి 29 ప్రభాతవార్త*

రైతులను మోసం చేస్తు అక్రమంగా ఎక్కువ తూకం వేస్తూ రైతులను దోపిడి చేస్తున్న సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘ ప్రతినిధుల బృందం మండలంలోని తొండ గ్రామంలో నిర్వహించిన సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల నుండి ధాన్యం కొనుగోలు తూకం వేసే క్రమంలో 41 కేజీల బదులు 47 కేజీలు బస్తాల తూకం వేశారని బస్తాకు 6 కేజీలు అదనంగా తూకం వేసి రైతులను మోసం చేశారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి రాత్రి పగలనక కుటుంబ సభ్యులు కష్టపడి ప్రైవేట్‌గా అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే తీరా అమ్మడానికి వచ్చేటప్పటికి ప్రభుత్వం నిర్వహించే సెర్ప్ చెంటర్లు కూడా రైతులను దోపిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటాంటి చర్యలు పునరావృతం



కాకుండా జిల్లా అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, మండల కార్యదర్శి శ్రీకాంత్, ఎక్బాల్, అశోక్, రవి, సత్యనారాయణ, మోహన్‌రావు, లక్ష్మయ్య, భిక్షం, వెంకన్న, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలి : ఆర్డీఓ రాజేంద్రకుమార్

*తుంగతుర్తి 29 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలని సూర్యాపేట ఆర్డిఓ రాజ ేంద్రకుమార్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. ఆకాల వర్షాల దృష్ట్యా రైతులు ఇబ్బందులు పడ కుండా కాంటాలు వేసి ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలి ంచాలని నిర్వాహకులకు సూచిం చారు. గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైన సమస్యలు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ఇటీవల వాతావరణంలో మార్పులు వస్తున్న దృష్ట్యా ముందస్తుగా ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులన్ని కల్పించాలన్నారు. ఈ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత శాతం మేర ధాన్యం వచ్చిందని ఎంత వరకు లారీలలో తరలించారని విషయాలపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో విషయాలు తెలుసుకున్నారు. ధాన్యం తరలించేందుకు వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్‌తో పాటు ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

*వేములపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



గ్రామ పంచాయితీ కార్యలయాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం ముగిసినప్పటికి నేటివరకు రెగ్యులరైజ్ చేయకపోవడం శోచనీయమని పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా కోశాధికారి, వేములపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి గజగంటి శ్రవణ్‌కుమార్ అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా, జూనియర్ పంచాయితీ కార్యదర్శుల చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెకు ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది సంఘీభావం ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ, ఎంపిఓ సంగీత, సూపరిండెంట్ నర్సింహ, టైపిస్టు సుజాత, జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మీ, మంగాపురం గ్రామపంచాయితీ సర్పంచ్ సైదులు, పంచాయితీ కార్యదర్శులు సామ్రాజ్యం సబితసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుని పరామర్శించిన వేముల

*నార్కట్‌పల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బెల్లి లింగస్వామిని శనివారం నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని రూ.10 వేల ఆర్థిక సమాయాన్ని అందజేశారు. ఆయన వెంట మాండ్ర సర్పంచ్ దొండ సౌమ్య రమేశ్ ఉన్నారు.

## ఆర్.విద్యాసాగర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*తుంగతుర్తి 29 ప్రభాతవార్త*

తెలంగాణ జల నిపుణుడు ఆర్.విద్యాసాగర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో విద్యాసాగర్‌రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సాగునీటి రంగంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించి ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించారని సమైక్యవాదుల జల దోపిడిపై జీవితాంతం పోరాడిన గొప్ప జల ఉద్యమకారుడు విద్యాసాగర్‌రావు అని కొనియాడారు. విద్యాసాగర్‌రావు ఆశయాల మేరకు ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యమిస్తూ తెలంగాణను సస్యశ్యామలం చేసే దిశగా సిఎం కెసిఆర్ శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు, దొంగరి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, బత్తుల జలందర్, నాయకులు భిక్షం, సూరయ్య, నాగరాజు, వెంకన్న, రవికుమార్, భాస్కర్, మల్లేపాక వెంకన్న, బొంకూరి జలందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేయాలి

### జడ్‌పి కోఆప్షన్ మెంబర్ ఎండి మోసిన్ అలీ

*వేములపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకునేందుకు అనేక ఇబ్బందులు పెడుతున్న అధికారులు అంటీముట్టనట్లు వ్యవహరించం అన్యాయమని జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ మోసిన్ అలీ మండిపడ్డారు. సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్‌రెడ్డితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎగుమతులు కాకుండా నిల్వ ఉంచిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన తరలించాలని మిర్యాలగూడ పరిధిలోని రైస్‌మిల్లులను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుంచి ఎగుమతి చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే దిగుమతి చేసుకుని లారీలను తిరిగి పంపించాలని మిల్లర్లను కోరారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, లారీ అసోసియేషన్‌తోపాటు జాయింట్ కలెక్టర్, డిఎస్ఓలతో చరవాణిలో మాట్లాడి వాతావరణం ఒక్కసారిగా చల్లబడటం పలు ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే కాంటాలు పూర్తిచేసి కళ్లాల్లో నిల్వ ఉంచిన రైతుల ధాన్యాన్ని ఎగుమతిచేసి కాంటాలు వేగవంతం చేయాలని కోరారు. అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా లారీల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని గొంగడితో సన్మానించిన రాజారమేష్‌యాదవ్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 29:

నల్లగొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని హాలియా మున్సిపాలిటీకి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ యాదవుల సాంప్రదాయ గొంగడితో సన్మానించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి గొర్రెల పంపిణీ పథకం మొదటి విడత పూర్తి కాకుండానే రెండో విడద ఇవ్వడం జరుగుతుందని,యాదవులను మభ్యపెడుతూ ఓట్లు దండుకోవాలని ఆలోచనలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని వారికి తెలియజేశారు. గ్రామాలలో అప్పుడే గొర్రెల పంపిణీ నడుస్తున్నట్లు ప్రచార ఆర్భాటం చేసుకుంటూ నేటి వరకు మున్సిపాలిటీ కేంద్రాలలో వాటి గురించి ఎలాంటి విధి విధానాలు ప్రభుత్వం నుంచి అందకపోవడం వల్ల మున్సిపాలిటీ ప్రాంతాలలో నివసించే గొల్ల కురుములు ఆందోలన చెందుతున్నారని కావున గొల్ల కురుముల గురించి మాట్లాడాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేశారు.



# జగన్మోహన్‌రెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు: నంద్యాల నర్సింహారెడ్డి

తిప్పర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

ఉమ్మడి దుప్పలపల్లి ఉపసర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు సిరిగిరి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది. ఆయన మృతదేహానికి శనివారం మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహ్మారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు తను పేద ప్రజల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి అన్నారు. పేద ప్రజలకు దుప్పలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాలు పంచడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అన్నారు. ప్రజా సమస్యల కోసం అనునిత్యం పని చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, ఎండి సలీమ్, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, సిపిఎం మండల కార్యదర్శి మన్న బిక్షం,సిపిఎం సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి కాసాని రాములు, భీమగాని శ్రీనివాస్, మండల నాయకులు భీమగాని గణేష్, దొంగరి వెంకన్న, శాఖ కార్యదర్శి మైల సైదులు శంకరవారి యాదగిరిరెడ్డి, వెంకన్న, సింహాద్రి, బ్రహ్మచారి,సాంబయ్య, శ్రీను, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ఓటర్ లిస్ట్‌ల అవగాహన సదస్సు

నకిరేకల్, ఏప్రిల్29, ప్రభాతవార్త:

నకిరేకల్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల ఓటర్ లిస్ట్‌ల అవగాహన సదస్సును ఆరు మండలాల తహశీల్దార్ మరియు ప్రజా ప్రతినిధులతో నల్లగొండ జెడ్పి సీఈఓ ప్రేమ్‌కరుణాకర్‌రెడ్డి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కొత్తఓటు నమోదు చేసుకొనుట మరియు డబల్ ఓటర్లు తొలగించుట గురించి ఈ సమావేశంలో నకిరేకల్ తహశీల్దార్ ప్రసాద్ రామన్నపేట ఆంజనేయులు, నార్కట్‌పల్లి సైదులు, చిట్యాల తహశీల్దార్ శ్రీనివాస్,కట్టంగూర్ తహశీల్దార్ దేశీయ, కేతేపల్లి తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, డిటి ఎలక్షన్ శ్రీనివాస్ అసిస్టెంట్ రఫీ అజాం మరియు రాజకీయ పార్టీ నాయకులు దైద రవీందర్, కందాల ప్రమీల ప్రగడపు నవీన్‌రావు, స్వల్ప శ్రీనివాస్, ఏతాకుల అంజయ్య నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం సకాలంలో ఎగుమతి అయ్యేలా చూడాలి

త్రిపురారం, ఏప్రిల్29, ప్రభాతవార్త:



ధాన్యం సకాలంలో ఎగుమతి అయ్యేలా చూడాలి. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతి అయ్యేలా చూడాలని మిర్యాలగూడ ఇంచార్జి ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ కేసి ప్రమీలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ధాన్యం కొనుగోలు ఎదురవుతున్న ఇబ్బందులు,సమస్యలను అడిగి తెలుసుకొని ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం ఎగుమతుల్లో ఎలాంటి ఇబ్బందుల్లేవని కాంటవ్వేషన్ దాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ఉండిరైతులకు అవసరమైన సహాయం చేయాలన్నారు. ఆయన వెంట ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ తదితరులున్నారు.

# అంటరానితనం అమానుషం

వలిగొండ ప్రభాతవార్త:



కులంపేరుతో, మతం పేరుతో దూషించడం వంటి అసభ్య పదజాలాన్ని దళితులపై ఉపయోగించడం అంటరానితనానికి అమానుష్యమని తహసీల్దార్ గణేష్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పైల్వాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఎస్సీ కాలనీలో సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకుని సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుడి బడి సమావేశాలలో అల్లం పేరుతో దూషించిన శిక్షింపబడుతారని అన్నారు. ప్రజలంతా కలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ శివలింగం, ఎంపీటీసీ చేగురి భారతమ్మ గోపాల్, ఏపీఒ యూని, బందారు నరేష్, జలందర్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎంఎల్ఎ రేపాల శ్రీనివాస్

వేములపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మిర్యాలగూడకు చెందిన మృతుడు మచ్చ రాము కుటుంబం ఆపదలో ఉందనే విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ రేపాల శ్రీనివాస్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా మృతునికికుటుంబానికి అవసరమైన కిరాణ సామాగ్రి, కూరగాయలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చరాము కుటుంబాని ్న అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

# అస్తి పన్నును చెల్లించిన హాలియా మార్కెట్ కమిటీ వారు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 29:



2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు అస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పించడం జరిగిందని కావున హాలియా మార్కెట్ కమిటీ వారు వారి యొక్క ఇంటి పన్నును చెల్లించి 5 శాతం రాయితీని వినియోగించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు కూడా ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, చైర్‌పర్సన్ సహాదారులు వెంపటి శంకరయ్య, మున్సిపాల్ సిబ్బంది, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు పలు సంఘాల సంఘీభావం

త్రిపురారం, ఏప్రిల్29, ప్రభాతవార్త:



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు జూనియర్, పొరుగు సేవల పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె శనివారానికి రెండో రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్న వారిని జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కోడిరెక్క రాజేందర్ కుమార్ సంఘం మండల అధ్యక్షులు కంచి రమేష్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియామక మండలి ద్వారా గత నాలుగేండ్ల క్రితం జూనియర్, పొరుగు సేవల పంచాయితీ కార్యదర్శులుగా నియమితులైన వీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో గ్రామస్థాయిలో కీలక భూమికపోషించటంతో పాటు గ్రామీణాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వారి సర్వీసులను వెంటనే క్రమబద్దీకరించాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఎస్.కె జాఫర్, జ్యోతిలతోపాటు సమ్మె చేస్తున్న జెపిఎస్, ఓపిఎస్‌లు అజ్మత్ రాధిక, శ్యాంసుందర్‌రెడ్డి సతీష్ రెడ్డి, అవినాష్, మాతంగి ప్రసాద్, ఆదాసు శ్రీనివాస్, వాణి, అనూష, రామయ్య, అశోక్, భిక్షం నాయక్, వాణి, జ్యోతి, మదన్మోహన్, పరంధాములు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్, నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో దైద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ లక్ష్యంగా భట్టి పాదయాత్ర


## -నేడు యాదాద్రి జిల్లాలోకి ప్రవేశించనున్న విక్రమార్కుడి పీపుల్స్ మార్చ్

## -వైఎస్సార్ తరహాలోనే కొనసాగిస్తున్న భట్టి పాదయాత్ర

భువనగిరి, ప్రభాతవార్త :

రేపటి సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి బిడ్డ భవిష్యత్తు బాధ్యత మాది అంటూ భరోసా ఇస్తూ .. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 526 కిలోమీటర్లు పూర్తి చేసుకుని ఆదివారం మధ్యాహ్నం యాదాద్రి భువనగిరి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. జనగామ నియోజకవర్గం పెంబర్తి గ్రామం నుండి ఆలేరు నియోజకవర్గం గుండ్లగూడెం మీదుగా ఆలేరు పట్టణానికి చేరుకుంటుంది. మే 6వ తేదీ వరకు యాదాద్రి జిల్లాలోని పాదయాత్ర కొనసాగుతుంది. పాదయాత్ర విజయవంతం చేయడానికి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు గత వారం రోజులు నుండి తీవ్రంగా శ్రమిస్తూ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పంచకట్టు, తలకు మూడు రంగుల పంచచుట్టి, కాళ్ళ బూట్లు వేసుకుని పాదయాత్ర కొనసాగిస్తున్న భట్టి విక్రమార్కను చూస్తే .. ప్రజలు కాంగ్రెస్ వర్గీయుల్లో కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తానని 2003లో వైఎస్ చేపట్టిన పాదయాత్ర రీతిలో భట్టి కొనసాగిస్తున్న పాదయాత్ర పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఈ పాదయాత్ర తమ గెలుపునకు ఉపయోగపడే విధంగా ఆలేరు, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు కార్యక్రమాన్ని డిజైన్ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ళు, నిధులు, నియామకాల లక్ష్యాలు నెరవేరకుండా అడ్డుగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ .. బీఆర్ఎస్ పరిపాలనలో దగా పడిన నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఆడబిడ్డలు, బడుగుజనులు నిరాశ చెందవద్దని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని భరోసా కల్పిస్తూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామం నుండి ప్రారంభమై పాదయాత్ర ఖానాపూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, వరంగల్ వెస్ట్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో దాదాపు 526 కిలోమీటర్ల మేర పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. పాదయాత్ర మొదలైనప్పటి నుండి 45వ రోజు నాటికి యాదాద్రి జిల్లాలోకి ప్రవేశిస్తున్నది. ఆరు రోజుల పాటు కొనసాగే పాదయాత్రకు జిల్లా కాంగ్రెస్ కమిటీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలేరు, కొలనుపాక, రఘునాథపురం, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి గ్రామాల్లో కార్నర్ మీటింగ్స్ ఏర్పాట్లు చేశారు. ఏప్రిల్ 30న ఆలేరులో నత్తనడకన సాగుతున్న రైల్వేగేట్ వద్ద అండర్పాస్ రైల్వే బ్రిడ్జి పనులను సీఎల్పీ నేత పరిశీలిస్తారు. రఘునాథపురాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, అఖిలపక్ష నాయకులు చేస్తున్న పోరాటానికి మే 1న సీఎల్పీ నేత సంఘీభావం ప్రకటించారు. యాదాద్రి పునఃనిర్మాణం తరువాత కొండపైకి ఆటోలను అనుమతించకపోవడంతో ఆటో డ్రైవర్లు గత ఏడాది నుండి దీక్షలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వీరి సమస్యను గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. పాదయాత్రలో భాగంగా మే 2న యాదగిరిగుట్ట పట్టణంలో ఆటో డ్రైవర్లతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సమావేశమై వారు చేసే మే 3న ఉదయం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వయంభూలను దర్శించుకుంటారు. మే 3న మధ్యాహ్నం భువనగిరి మండలం బస్వాపురం రిజర్వాయర్ డ్యాం వద్ద నిర్వాసితులతో సమావేశం అవుతారు. మే 4న సీఎల్పీ నేత విక్రమార్క పాదయాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్వాసితులతో సమావేశమై వారు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం ప్రకటిస్తారు. జిల్లా కేంద్రానికి పాదయాత్ర చేసుకున్న సందర్భంగా భువనగిరి పట్టణంలో భారీ ప్రదర్శన చేయడానికి డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మే 6న పోచంపల్లిలో చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటారు. మే 6న భువనగిరి నియోజకవర్గం జలాల్‌పురం గ్రామం నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొత్తగూడెంలోకి భట్టి విక్రమార్క ప్రవేశించనున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో ఆరు రోజులు పాటు కొనసాగే పాదయాత్ర ఆలేరు నియోజకవర్గంలో 48 కిలోమీటర్లు, భువనగిరి నియోజకవర్గంలో 38 కిలోమీటర్లు మొత్తం 86 కిలోమీటర్ల మేర సాగనుంది. పాదయాత్ర జరిగే రూట్‌లో ఇప్పటికే వాల్‌రైటింగ్ పూర్తి చేశారు. దారి పొడువునా స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. పాదయాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు మమేకమయ్యే విధంగా నిర్వాహకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.





## అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి

## ...పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ,29ఏప్రిల్,ప్రభాతవార్త:

అంగన్వాడి సెంటర్లకు మే నెలమొత్తం సెలవులు ఇవ్వాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డిఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేనెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చినట్టుగా అంగన్వాడి సెంటర్లకు టీఆర్‌హెచ్ఆర్ ఇస్తూ సెలవులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్‌లలో కనీస వసతులు కరెంట్, ఫ్యాన్ ఉండవని,దీంతో పిల్లలు ఇబ్బందులు పడతారన్నారు. మే నెల మొత్తం అంగన్వాడి సెంటర్లకు సెలవులు ఇవ్వాలని ఆయన కోరారు.

## జెఈఈ మెయిన్స్‌లో ధీరజ్ నాయక్‌కు

## ఆల్ఇండియా 15వ ర్యాంకు



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వద్యా తండా గ్రామ పంచాయితీ పరిధిలోగల సేవ్యా తండాకు చెందిన నేనావత్ ధీరజ్ నాయక్ జెఈఈ మెయిన్స్ ఆల్ఇండియా 15వ ర్యాంకు సాధించడం జరిగింది. తల్లిదండ్రులు నేనావత్ సేవ్యానాయక్ శైలజ తండ్రి నేనావత్ సేవియా నాయక్ ఎన్ఎఫ్‌సిలో సైంటిఫిక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. తల్లి గృహిణి తమ కుమారుడికి ఆల్ ఇండియా 15వ ర్యాంకు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కరపత్రం ఆవిష్కరణ



చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

పట్టణ శివారులో గల శ్రీ బాలనర్సింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. వచ్చే నెల 5న స్వామి వారి తిరుకల్యాణం నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఛైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి తెలిపారు. వార్షికోత్సవాలకు సంబంధించిన పనులను మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు మెండె సైదులు, పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, ఇమ్మడి వెంకన్న, గంటా శ్రీనివాసరెడ్డి, కూనూరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ఆర్ఎంపిల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. శనివారం గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో విజిఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రామాల్లో గ్రామీణ ప్రజలకు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆర్ఎంపిల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో ఆర్ఎంపిల సంక్షేమ భవనం కోసం రూ. 10 లక్షలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్‌ను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీ

చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



చిట్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రెండు లారీలు ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీకొన్నాయి. విజయవాడ వైపు నుండి వస్తున్న లారీ చిట్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల జంక్షన్ వద్దకు రాగానే భువనగిరి రోడ్డు వైపుకు వెళ్లేందుకు మళ్లుతుండగా హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపు వెళ్తున్న లారీ ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో రెండు లారీలు జాతీయ రహదారిపై అడ్డంగా నిలిచిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు వాహనాలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు క్రేన్ సహాయంతో రహదారిపై నిలిచిపోయిన రెండు లారీలను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందిని తొలగించారు.

## విద్యుత్ ఏఈకి వెలిమినేడు

## ఎంపిటిసి సభ్యురాలు వినతి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఎంపిటిసి దేశబోయిన స్వరూప నర్సింహ శనివారం విద్యుత్ ఏఈని కలిసి గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని బీసీ కాలనీలో లోవోల్టేజి కారణంగా విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయని, వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి కాలనీవాసుల సమస్యలు తీర్చాలన్నారు. అదే విధంగా మెయిన్ లైన్ స్తంభాలలో కొన్ని ఇనుప స్తంభాలున్నాయని, వాటి స్థానంలో కొత్త స్తంభాలు వేయాలని వినతిలో పేర్కొన్నారు.

# ఆనాటి జ్ఞాపకాలు మధురాతి మధురం

**భువనగిరి, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా అనాజిపురం గ్రామంలో శనివారం 1997 –1998 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారికి చదువుచెప్పిన గురువులను కూడా ఆహ్వానించి వారికి గౌరవంగా పాదాభివందనాలు చేశారు. విద్యార్థులు వారి గురువుల ముందు మాట్లాడుతూ .. గురువులు నేర్పిన విద్యతో ప్రస్తుత వాళ్ళు ఏఏ స్థాయిలో ఉన్నారు అనే విషయాన్ని ఆ గురువులకు తెలియజేశారు. ఆ పూర్వ విద్యార్థుల మాటలు విన్న గురువులు తన్మయత్వంతో ఉప్పొంగిపోయారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆనందంగా మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు వారు చాలా రోజుల తరువాత అందరూ మిత్రులతో కలవడం వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆనాటి తీపి జ్ఞాపకాలన్ని నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, గురువులు



వెంకట్‌నర్సయ్య, యశోద, పాండురంగ,వసుంధర, పూర్వ విద్యార్థులు మర్రి శ్రీనివాస్, కొర్రిపల్లి ఉపేందర్, కోట అమరేందర్, ఎం.డీ.ముస్తఫా, భిక్షపతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఐదు రోజులు అయిన ఇంతవరకు కొనుగోలు చేయలేదని, కేంద్రానికి ఎలాంటి అధికారులు రాలేదని, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వర్షానికి ధాన్యం తడిసి రైతులు నష్టం జరుగుతుందని అన్నారు. రైతుల కష్టాలను చూసి అగ్రికల్చర్ ఆఫీసర్, ఎమ్మార్‌ఓకు ఫోన్ చేసి తక్షణమే వచ్చి ప్రజలను సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా అధికార డొంకెన రాజుగౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దానబోయిన వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్,



బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నరేందర్ నాయక్; బాబుల నాయక్ తండ సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్, బీజేవైఎం మండల జనరల్ సెక్రెటరీ మేకల పాండు, శత్రు నాయక్, బూత్ కమిటీ అధ్యక్షుడు మాలోత్ రామునాయక్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మాలోత్ గణేష్, ఉదయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించే వరకు ధర్నా చేస్తాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

జూనియర్ ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ధర్నా నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరే రాజు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజ్ చేయాలని, అవుట్సోర్సింగ్ అనే వ్యవస్థను ఎత్తివేసి వారిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మార్చి వారి యొక్క ప్రవేశనరీ కాలాన్ని కూడా సర్వీస్ కాలంగా పరిగణించాలని, మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఎక్స్గ్రేషియా ప్రకటించానలి, ఈ సమస్యలు తీరేంతవరకు సమ్మె విరమించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నజీర్, జిల్లా జనరల్ సెక్రెటరీ నరేందర్, జిల్లా



ట్రెజరర్ శివశంకర్, తుర్కపల్లి మండల కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేష్, సాయికుమార్, కొండయ్య, అల్తాఫ్, సోమేశ్; బాలరాజు, అరుణ్‌కుమార్, సందీప్‌రెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, స్వరూప, జ్యోతి, రోజా, శిరిష, సుప్రజా పాల్గొన్నారు.

## బేగంపేటలో అలరించిన హరికధ కాలక్షేపం

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలలోని బేగంపేట గ్రామంలో శుక్రవారం రాత్రి హరికథ కాలక్షేపం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి మందిరం ఆవరణలో ఈ కార్యక్రమం జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భీష్మ ప్రతిజ్ఞ, కథనం, మరికథగా కథకులు నారాయణదాసు చక్కగా తెలిపారు. గ్రామంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా పాల్గొన్నవారు ఎంతో సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. శనివారం రాత్రి బోనాలు సమర్పించగా ఆదివారం సామూహిక వనభోజన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. హరికథ కాలక్షేపంతో తనకెంతో ఆనందం కలిగిందని మాజీ ఎంపీటీసీ, సభ్యులు భోగ హరినాథ్, ఇతర పెద్దలు తెలిపారు.

## కొనసాగుతున్న జేఏసీ రిలే దీక్షలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 263వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. చల్లురిచిన్న పోచయ్య, రసమల్ల శ్రీశైలం, గోళికిరణ్, కటకం నగేష్, కటకం గణేష్, కటకం శివ, నెరల్లా భద్రయ్య, గణపురం నర్సింహులు, లెల్లెపటిపాపిరెడ్డి, కొన్నే యాదగిరి, కొన్నే బాషయ్య, ముడుగుల మల్లేషం, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## 2వ రోజు కొనసాగిన జేపీఎస్ సమ్మె

**గుండాల ప్రభాతవార్త:**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల శిక్షణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని ఎంపీపీ కార్యాలయ ఆవరణంలో శాంతియుత నిరవధిక సమ్మె రెండవ రోజు చేరుకున్నది. ఈ సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు దయాకర్‌రెడ్డి, రమేష్ మనువార్, ధనుంజయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, ఎం.రాజు, ప్రియాంక, డి.రాజు, బాలలక్ష్మి, విజయ, సరిత, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి రెండు ఆవులు మృతి

**మోటకొండూరు ప్రభాతవార్త:**



విద్యుత్ ఘాతానికి రెండు అవులు మృతి చెందిన సంఘటన చామాపూర్ గ్రామంలో వర్షానికి ఎల్లంల శోభా రామ్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద విద్యుత్ స్థంభంపైన విద్యుత్ ఇన్సులేటర్ తెగి పాశం బాల్‌రెడ్డికి సంబంధించిన రెండు ఆవులపై పడడంతో విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు, బాధితులు తెలిపారు. రెండు ఆవుల విలువ రూ.1లక్ష60వేలు నష్టం జరిగినట్లు పాశం బాల్‌రెడ్డి తెలిపారు. ఆవులను చూసి బాల్‌రెడ్డి కన్నీరు పెట్టారు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, బాధితులు కోరారు.

## దేవాలయ కమాన్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామికి సంబంధించిన కమాన్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి శనివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి సంబంధించిన కమాన్ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నట్లు భక్తులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ధ్యానం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి కోరారు. శనివారం తుర్కపల్లి మండల పరిధిలోని చిన్న లక్ష్మాపురం, ములకలపల్లి, తుర్కపల్లి, వాసాలమర్రి, గంధ మల్ల గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాఇన్న విక్రయించి నాణ్యమైన ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోమ్మిరిసెట్టి నరసింహులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, గద్ద కరుణాకర్, బోళ్ల కనకలక్ష్మి నరసింహులు, సర్పంచులు పోగుల ఆంజనేయులు, దుబాల శ్రీనివాస్‌రెడ్డి, సాగర్ల వాణి పరమేష్ యాదవ్, ఇమ్మడి మల్లప్ప, నాయకులు గోనె జహంగీర్, మాడిశెట్టి భాస్కర్, వెంకటరెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి ..

**ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :**

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సప్రాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ్మెల్యే మాట్లాడుతూ .. రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేకనే బీజేపీ విమర్శలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వాడవాడలా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి మరో సారి కేసిఆర్ ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్,



మాజీ ఎంపీపీ కే.భాగ్యశ్రీ, క్లస్టర్ ఇంచార్జ్ లగ్గాని రమేష్‌గౌడ్, నాయకులు గడ్డమేరి రమేష్‌గౌడ్, పంజాల వెంకటేషం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎర్రభూపాల్‌రెడ్డికి సీపీయం సంతాపం

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

మండలలంలో శుక్రవారం సాయంత్రం కామ్రేడ్ ఎర్రభూపాల్‌రెడ్డి గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలుసుకున్న సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ శనివారం భూపాల్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ .. ఎర్రభూపాల్‌రెడ్డి 1950 నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ కోటమర్తి గ్రామంలో క్రియాశీలక కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోవడం పార్టీకి దురదృష్టకమరని, పార్టీని తీరని లోటు అని అన్నారు. అనంతరం సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు మాట్లాడుతూ .. భూపాల్‌రెడ్డి నిరారంబడ జీవితాన్ని గడిపి కోటమర్తి గ్రామంలో పార్టీని బలోపేతం ఏయడంలో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ కష్టకాలంలో ఉన్నా కూడా అధైర్య పడకుండా పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన నాయకుడు ఎర్ర భూపాల్‌రెడ్డి అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గుడిపాటి నర్సయ్య, వేముల పుష్ప,



ఎర్ర భూపాల్‌రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీపీయం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, సీపీయం మండల కమిటీ సభ్యులు చెడిపల్లి రవీందర్, తుమ్మల వెంకట్‌రెడ్డి, భూపతి నర్సయ్య, చిత్తలూరి మల్లయ్య, స్వామి, సీపీయం కోతమర్తి శాఖ కార్యదర్శి కందుల ఐళ్ళమల్లు, సభ్యులు ముద్రబోయిన నాగార్జున్, నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొడ రమేష్, బొమ్మగాని లక్ష్మయ్య, రవీందర్‌రావు, రాంకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కామునిగూడెంలో కొత్తవిద్యుత్ స్థంబాల ఏర్పాటు

**ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :**

కామునిగూడెంలో విద్యుత్ తీగలు వేలాడకుండా అదనపు, కొత్త విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులను సర్పంచ్ జన్నాయికోడె నగేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ .. గ్రామంలో ప్రజాప్రతినిధుల, అఖిలపక్ష నాయకుల, అధికారుల నుండి సహకారం ఉంటేనే మరిన్ని అభివృద్ధి పనులను చేయగలుగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, సీపీయం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, ప్రముఖ వ్యాపార వేత్త



తొర్ర విష్ణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు పాశం అనంతరెడ్డి, మల్లయ్య, యలగందుల శ్రీను, తొండల అనిల్, రాగటి శ్రీశైలం, లోడి భాస్కర్, లోడి హరీష్, లోడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేదలకు వరం

**మోటకొండూరు ప్రభాతవార్త:**



తెలంగాణలో నిరుపేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మోటకొండూరు మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం ప్రారంభించి, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఇందిర, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోట్ల యాదయ్య, తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు వడ్డే బోయిన శ్రీలత, పన్నాల బాయమ్మ, బాల సిద్ధులు, ఎంపీటీసీ అంజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం భారీ వర్షం

**మోటకొండూరు ప్రభాతవార్త:**



మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం ఉరుముల మెరుపులతో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో స్వల్ప విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యం రాశుల్లోకి వర్షపు నీరు భారీగా చేరడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని రైతులు కోరారు.

## నాగరాజు మృతికి బిఆర్ఎస్ నాయకుల సంతాపం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అంతటి వెంకటేశంగౌడ్ సోదరుడు అంతటి నాగరాజు గౌడ్ గుండెపోటుతో మృతి చెందారు. శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డిలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని సోదరుడు, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, సర్పంచ్‌లు జనగాం రవీందర్‌గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మర్రి జలంధర్‌రెడ్డి, కక్కిరేణి బొందయ్య, ఏనుగు రఘుమారెడ్డి, సుంకరి యాదగిరి, నారగోని దుర్గయ్య, నాయకులు బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కాటం సత్తయ్య, అంశల సత్యనారాయణ, గోపగోని నర్సింహ, బుస్సు శ్రీనివాస్, మురళి, బూరుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లివంగయ్య అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శనివారం నిర్వహించిన బొడ్రాయి వార్షికోత్సవం, కంఠమహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంఠమహేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రహారీగోడ నిర్మాణానికి హామీ ఇచ్చారు. అనంతరం జాతీయ రహదారి పక్కన గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మాణాన్ని ఆయన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర మ్న్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నర్రా భిక్షంరెడ్డి, మేడి రాజు, చిత్రకంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని నిరవధిక సమ్మె

**చిట్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా నియామకమై నాలుగేళ్లు పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ం క్రమబద్ధీకరణ చేయకపోవడానికి నిరసనగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండవ రోజుకు చేరింది. ఈ సమ్మె శిబిరంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నల్లగొండ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

## ఎంపీ కోమటిరెడ్డికి ఎమ్మెల్యే కంచర్ల సవాల్

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

గడిచిన 20 సంవత్సరాలలో మంత్రిగా, ఎమ్మెల్యేగా నీవు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నాలుగున్నర సంవత్సరాల్లోనే పూర్తి చేశానని దీనిపై నల్లగొండ పట్టణంలో ఏ సెంటర్‌లోనైనా బహిరంగ చర్చకు సిద్ధమేనా అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సవాల్ విసిరారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ అభివృద్ధి కోసం రాజీనామా చేసి ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని, దీనికి నువ్వు సిద్ధమేనా అని కోమటిరెడ్డిని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో గెలిచి నమ్మక ద్రోహం చేసిన కుటుంబం మీది కాదా అని ప్రశ్నించారు. ఎప్పుడూ మోసపూరిత మాటలే తప్ప నీవు చేసింది శూన్యమని విమర్శించారు. జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కోమటిరెడ్డి



ఇంతకీ నువ్వు ఏ పార్టీలో ఉన్నావో ముందు ప్రజలకు తెలపాలని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలను గెలిపించిన ఘనత జగదీష్‌రెడ్డికే దక్కిందన్నారు. మారుతి షో రూమ్ కోసం మర్రిగూడ బైపాస్ వద్ద ఏర్పాటు చేయాల్సిన ఫ్లైఓవర్‌ను తీన షోరూమ్‌ను కాపాడుకోవడం కోసం చర్లపల్లిలో ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వలన 32 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకున్నది నీవు కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి బీసీలకు చేసిన ద్రోహం గురించి బీసీ నాయకులైన సుంకరి మల్లేష్‌గౌడ్, స్వామిగౌడ్, పుల్లెంల వెంకట నారాయణగౌడ్‌లను అడిగితే తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ వస్తుందో రాదో అనే గుబులుతోనే నల్లగొండ నుండి పోటీ చేస్తానని మీడియాలో రాయించుకుంటున్నాడని దమ్ముంటే నల్లగొండ నుండే పోటీ చేయ్ ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దత్తత మాటలను నిలబెట్టుకున్న వ్యక్తి సీఎం కెసిఆర్ అన్నారు. ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని బిజెపి నాయకులు విమర్శిస్తుంటే నోరు మెదపని కాంగ్రెస్ నాయకులు దీనిపై ముఖ్యమంత్రి కెసిఆర్ బిజెపి నాయకులకు సమాధానం ఇచ్చారన్నారు. నల్లగొండ అభివృద్ధి కోసం ప్రాణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, అభివృద్ధి చేయలేకపోతే తల తీసి పక్కన పెడతానని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తన తమ్ముడి గెలుపు కోసం బిజెపికి ఓట్లు వేయమని చెప్పిన ఘన చరిత్ర నీది, నీ చరిత్ర ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, నిరంజన్‌వలీ, బక్క పిచ్చయ్య, భువనగిరి దేవేందర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# గుత్తాకు గ్రూప్‌లను తయారు చేయడం వెన్నతో పెట్టిన విద్య

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి నాటి నుండి నేటి వరకు గ్రూప్‌లను తయారు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మళ్ల మోహన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎంపిపి మనిమిద్దె సుమన్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నిరుద్యోగ నిరసన సభ పట్టణంలో నిర్వహిస్తే అధికార పక్షం రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై అవాకులు చవాకులు పేలడం సరైంది కాదన్నారు. ప్రతిపక్షంగా ఉండి అధికారపక్షం లోపాలను ఎత్తిచూపే సమయంలో ఆరోపణలు చేస్తే మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలపై అసత్య ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. 2004లో టిడిపి తరపున పోటీ చేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఓడగట్టమని అనంతరం 2009లో డైరెక్టుగా కాంగ్రెస్‌కి వచ్చి ఎంపిగా పోటీ చేస్తే కష్టపడి గెలిపించామన్నారు.



2014లో కూడా ఎంపిగా గెలిపించిన కాంగ్రెస్ పార్టీని కాదని టిఆర్ఎస్‌తో అంటకాగిన గుత్తా సుఖేందర్‌రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి 2023 ఎన్నికల్లో నల్లగొండ నుండి కోమటిరెడ్డిపై పోటీ చేసి గెలిస్తే తాను ఆయన కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తానని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుండి రాహుల్‌గాంధీ వరకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని బిఆర్ఎస్ పార్టీలోనే గ్రూప్‌ల లొల్లి ఉందని, నల్లగొండ నుండి ఎవరు పోటీ చేస్తారో కూడా సందిగ్ధంలో ఉందన్నారు. బిసి నేత అయిన పిల్లి రామరాజు యాదవ్‌ను పట్టణ అధ్యక్షుడి పదవి నుండి ఎమ్మెల్యే అకారణంగా తొలగించారని ఆరోపించారు. టిడిపిలో ఉన్నప్పుడు కంచర్ల భూపాల్‌రెడ్డి కెసిఆర్‌ను తిట్టిగన వీడియోలు తన వద్ద ఇప్పటికీ ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో భూపాల్‌రెడ్డి జాతకం తెలుస్తుందన్నారు. ఎంపిపి, జడ్పీటీసితో పాటు మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు ధీటుగా 20 కౌన్సిలర్ సీట్లను గెలిచామని వెంకట్‌రెడ్డి సత్తా ఏమిటో అర్థం కావాలన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో నల్లగొండ నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఇంతియాజ్, సమద్, బొజ్జ శంకరయ్య, జూలకంటి సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గాలి నాగరాజు, చింతపల్లి బాలకృష్ణ, యన్నమల్ల అనిల్, వడ్డేపల్లి కాశీరాం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్తులు

*మర్రిగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో వానరం మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొంపల్లి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మానవతా దృక్పథంతో హిందూ సంప్రదాయం ప్రకారం డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహిస్తూ గ్రామ శివారులో ఖననం చేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మెండు తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు రాములు, రామస్వామి, వెంకటయ్య, యూత్ సభ్యులు రమేష్, సుమన్, రవి, రఘు, గణేష్, అంజి, భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ అందుకున్న కంచుకట్ల సుభాష్

*మర్రిగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాటానికి గాను జీవితాంతం పోరాటం చేసిన కంచుకట్ల సుభాష్‌కు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందజేసి సత్కరించింది. తమిళనాడు రాష్ట్రంలో హోసూర్‌లో జాతీయ మానవ హక్కుల కమీషన్ బోర్డు కమిటీ చైర్మన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తన పోరాటాని్న గుర్తించి అవార్డును అందజేసిన అకాడమీకి కంచుకట్ల సుభాష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరం వెంకటేశ్వర్లు, ఎలిమినేటి సత్తిరెడ్డి, మహేశ్వరం సురేష్, లింగంపల్లి కళ్యాణ్, టెలిజాల శివ తదితరులు అభినందనలు తెలిపారు.




## రియల్టర్ల స్వార్థం - గౌడన్న బతుకులపై వేటు

### సంఘటనా స్థలంలో నాంపల్లి ఎక్సైజ్ పోలీసుల విచారణ

*మర్రిగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



రియల్టర్ల స్వార్థానికి గీత వృత్తిని నమ్ముకున్న గౌడన్నల జీవితాలు చితికిపోతున్నాయి. గీత వృత్తినే ఆధారంగా చేసుకుని గీత కార్మికులు జీవిస్తున్న తరుణంలో రియల్టర్లు తమ స్వార్థానికి కల్లు వచ్చే తాటి చెట్లను సైతం ల్యాండ్ డెవలప్‌మెంట్ పేరుతో నరికివేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మండలంలోని కొండూరు రెవిన్యూ పరిధిలోని 45వ సర్వే నెంబర్‌లో ఏడెకరాల భూమిలో ఉన్నటువంటి తాటిచెట్లను రియల్టర్లు అక్రమంగా నరికివేశారనే ఫిర్యాదుతో నాంపల్లి ఎక్సైజ్ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అదే విధంగా పక్కన స్థలంలో కూడా నరికివేసిన తాటి చెట్ల గురించి కూడా విచారణ చేపట్టారు. విచారణ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం మంజూరు

*మర్రిగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

మర్రిగూడ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి కిష్టరాంపల్లి రోడ్డు వరకు 220 మీటర్ల మేరకు ఆర్అండ్‌బి నిధులు రూ. 44.20 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. మే 1వ తేదీన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శంఖుస్థాపన చేయనున్నట్లు ఆర్అండ్‌బి జెఈ అనిత తెలిపారు. శంఖుస్థాపన కోసం శిలాఫలకం ఏర్పాటుకు శనివారం బస్టాండ్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహ సమీపంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఆమె వెంట డీఈ ఖాజన్‌గౌడ్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, కాంట్రాక్టర్ జానీ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

*మర్రిగూడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మండలంలోని మర్రిగూడ, శివన్నగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. నేటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు? ఎంత మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేశారు అనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్లు పందుల యాదయ్యగౌడ్, బాలం నర్సింహ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

## గొర్రెల పంపిణీపై లబ్ధిదారులకు అవగామణ సదస్సు

*బీబీనగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ అవగాహన సదస్సును మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం బీబీనగర్, గూడూరు, అన్నంపట్ల, ముగ్దుంపల్లి, గొల్లగూడెం, రావి పహాడ్, మాదారం గ్రామాల్లోని లబ్ధిదారులకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత జీవాల పంపిణీలో ప్రభుత్వం ఇస్తున్న సబ్సీడిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, మండల ప్రత్యేక అధికారి ధనుంజయ్, సర్పంచులు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, గుండెబోయిన రమేష్ యాదవ్, పద్మ శ్రీశైలం యాదవ్, పెంపకం దారుల అధ్యక్షులు సోము రమేష్ కురుమ, మాజీ ఎంపిటిసి సోము గోపాల్, పెంపకం దారుల మండల ఉపాధ్యక్షులు పర్వతం శ్రీశైలం, జంగయ్య, దవ్వాడి సత్యనారాయణ, పేరబోయిన నరేష్, పర్వతం కృష్ణ, రమేష్, పశువైద్య అధికారి కె.ఉషా, శిరీష, అన్వర్ అలీ, సిద్దులు, జాన్, లబ్ధిదారులు తదితరులున్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

## -తడిచిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

*భువనగిరి, ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మార్కెట్‌కు వచ్చిన వడ్లను వెంటనే రైతుల నుండి తూకం వేసి తీసుకోవాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీయం ఆధ్వరనంయలో మండల పరిధిలోని నమాత్‌పల్లి, బస్వాపురం గ్రామాలలో మార్కెట్‌లో సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ .. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను అన్ని గ్రామాల్లో తక్షణమే ప్రారంభించాలని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన వరి పంటకు తోటలకు నష్టపరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి 7వేల కేంద్రాలు తెరిచామని, కొనుగోలు కూడా ప్రారంభం చేశామని, ప్రభుత్వం చేసిన ప్రకటన వాస్తవాలను దూరంగా ఉన్నదని అన్నారు. మార్కెట్‌లలోకి ధాన్యం తెచ్చి 30 రోజులు అయినా ధాన్యం కొనకపోవడంతో రైతులు మార్కెట్‌లో ఉండి ధాన్యంకు కాపలా కాస్తున్నారని, తెచ్చిన వడ్ల నిలువ చేయడానికి ఒక్కొక్క రైతు వేలాది రూపాయలు పట్టాలకు అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం నుండి మార్కెట్‌లోకి తెచ్చిన ధాన్యం నిల్వ చేసుకోవడానికి తగిన ఏర్పాట్లు లేకపోవడంతో గత రెండు రోజులుగా అకాల వర్షాల వల్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం తడిచిపోయిందని, తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులకు జరిగిన నష్టం కమిటీలే భరించాలని డిమాండ్ చేశారు.



మ్యాచర్‌తో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు జిట్టా అంజిరెడ్డి, సీపీయం వెంకటేష్, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, రెండు గ్రామాలకు సంబంధించిన సీపీయం గ్రామ నాయకుల మచ్చ మధు, ఐతరాజు కిష్టయ్య, బీనబోయిన ముత్యం ప్రకాష్, రైతులు గాండ్ల నర్సింహా, ఎల్లంల శేఖర్, నాగుదేవీ, కంబాలపల్లి పద్మమ్మ, నాగు సునీత, ఎల్లంల ఐల్లమ్మ, కంబాలపల్లి లలిత, నాగు నరేష్, కోయగూర ఆంజనేయులు, రాసాల దయాకర్, ఉడుత జహంగీర్, గడమీది నరసింహా, మచ్చ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు

## వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్



*చండూరు,29ఎప్రిల్,ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోళులన వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. శనివారం చండూరు వ్యవసాయ మార్కెట్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేసి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో ముచ్చటించారు.వర్షాలకారణంగా ధాన్యాన్ని పట్టాలతో కప్పి తడవకుండా చూడాలననఆనరు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ఆయన వెంకట తహసీల్దార్ అర్చనరెడనఇడ, సీనియర్ అసిస్టెంట్ సైదులు, తదితరులు ఉన్నారు.

# అకాల వర్షాలకు అపార

## -రైతన్నల కళ్ళల్లో మిగిలిన కన్నీళ్ళు

## -రైతులు అధైర్యపడొద్దు .. ప్రభుత్వం అండగా ఉంటుంది

## -తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

## -ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలి, జాప్యం జరిగితే సహించేది లేదు

*భువనగిరి, ప్రభాతవార్త :*



గత రెండు రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసి వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కళ్ళముందే తడిచి ముద్దవడాన్ని చూసి రైతన్న చేసేది ఏమీ లేక కన్నీళ్ళు కారుస్తున్నారు. మహిళా రైతులలయితే బోరున విలపిస్తున్నారు. ధాన్యాన్ని అమ్మడానికి అని ఐకేపీ సెంటర్‌లకు మార్కెట్ యార్డ్‌లకు తీసుకువచ్చి కుప్పలుగా పోసిన ధాన్యం కొనుగోలు చేసేవారు లేకపోవడం అధికారులు పట్టించుకోక చేసిన నిర్లక్ష్య కారణంగా అకాల వర్షాలకు అన్నదాత ధాన్యం వర్షర్పణమైంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారా .. గిట్టుబాల ధర ఇస్తారా లేక సగం ధర మాత్రమే కట్టిస్తారా అని బాధ ఒక పక్క అసలు ధాన్యం కొనుగోలు చేస్తారా లేదా అనే రైతన్నలను వేధిస్తోంది. కోసం పంట ఈ విధంగా నష్టపోతే జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో ఇంకా కోయని పంట పొలాలు ఉన్నాయి. గాలి దుమారంతో కురిసిన భారీ వర్షాలకు పొలాల్లోనే వరి చేసు వంగిపోయి గింజలు నేలరాలి మట్టిపాలయ్యాయి. ఈ దృశ్యాలను చూసిన రైతన్నలు నెత్తి నోరు కొట్టుకుంటూ మమ్మల్ని ఆదుకునే వారు ఎవరని విలపిస్తున్నారు. యాదా ద్రిభువనగిరి జిల్లాలో వందల ఎకరాల్లో పంటల పొలాలు నష్టపోయాయి. శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు మధ్య గంట పాటు భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలు తమ పాలిట యమపాశాలుగా మిలిలాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి చౌటుప్పల్ మోత్కూరు జిల్లా ప్రాంతాలలో మార్కెటింగ్ యార్డ్‌లకు తరలించిన ధాన్యమే కాకుండా ఐకేపీ సెంటర్‌ల వద్ద ఉన్న వేలకింటాలను ధాన్యం వర్షానికి తడిసిపోయింది. తడినన ధాన్యాన్ని అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవని, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డితో కలిసి స్థానిక మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేందర్‌రెడ్డి తడిచిన ధాన్యాన్ని ఎమ్మెల్యేకి చూపించి అకాల వర్షాలకు రైతులు పడుతున్న ఇబ్బందులు నష్టాలను ఎమ్మెల్యేకు వివరించారు. తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి తడిచిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ధాన్యాఇన్న ఎప్పటికప్పుడు మార్కెట్ యార్డ్‌ల నుండి ఐకేపీ సెంటర్‌ల నుండి తరలించాలని రైతన్నను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని



కోరారు. మిల్లర్లు అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా వచ్చిన ధాన్యాన్ని ఎత్తి ఎప్పటికప్పుడు తరలించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట భువనగిరి సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ పట్టణ టీఆర్ఎస్అధ్యక్ష, కార్యదర్శులు వీవో కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు గోమారి సుధాకర్‌రడెఇ్డ, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్ణయ్య, డైరెక్టర్ వెల్దుర్తి రఘునాథ్, మార్కెట్ సెక్రటరి సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులు జరుగుతున్న ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*సూర్యాపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:*

శనివారం మధ్యాహ్నం కోదాడలోని వెంకటలక్ష్మి రైస్ మిల్, సూర్యాపేటలోని శివసాయి రైస్ అండ్ పోర్మిల్, హుజూర్‌నగర్ రైస్ మిల్లుల యాజమాన్యాలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ముందుగా సూర్యాపేటలోని శాంతి నగర్ వద్ద గల శివసాయి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. హమాలీల సంఖ్యను పెంచాలని, వాహనాల నుండి ధాన్యం దిగుమతి వేగంగా జరపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కోదాడ పట్టణంలోని కోమరబండ ప్రాంతంలో గల వెంకటలక్ష్మి రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన సంబందిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో హుజూర్‌నగర్‌కు చెందిన రైస్ మిల్లర్ల యాజమాన్యంతో కలెక్టర్ సమావేశ పరిచి వాతావరణ పరిస్థితి కనుగునంగా మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరించాలని, సూర్యాపేట తుంగతుర్తి ప్రాంతాల దాన్యాన్ని కూడా హుజూర్‌నగర్ మిల్లర్లు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు వెంకారెడ్డి, కిషోర్‌కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్‌శర్మ, డిఎస్ఓ పుల్లయ్య, డిటీసీఎస్ నాగలక్ష్మి, రైస్ మిల్లర్ల యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.



# రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*కోదాడ రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటలక్ష్మి రైస్ మిల్లును శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పీఏసీఎస్, ఐకెపి సెంటర్ల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసి మిల్లులకు తరలించే విషయంలో కొమరబండ శ్రీ వెంకటలక్ష్మి రైస్ మిల్లులో దిగుమతి విషయంలో క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్ణీత సమయంలో ధాన్యమును దిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యాజమాన్యాన్ని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఐకెపి, పీఏసీఎస్ నిర్వాహకులు సహకరించాలన్నారు. వారి వెంట ఆర్డీవో కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, డిటిలు శ్రీనివాస్, రామిరెడ ఇడ, అనిల్‌బాబు, ఆర్ఐ ప్రసాద్, సీసీ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.